
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5 ఆదివారం 7 జూలై 2024





తుళ్లూరు లింగాయపాలెం రీచ్‌లో భారీగా నిల్వ ఉన్న ఇసుక లాట్లు



ఇసుక.. ఐదేళ్లుగా విసిగించింది. ఇసుక అందక భవన నిర్మాణదారులు అష్టకష్టాలు పడ్డారు. ఇసుక లేక పనులు జరగక కూలీలు ఉపాధి కోల్పోయారు. అలాగని ఇసుక తవ్వకాలు జరగలేదా అంటే ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వైసీపీ నేతలు ఇష్టా రీతిన నదీగర్భాలను కుళ్ల బొడి చేశారు. ఇసుకాసురులుగా మారిన నేతలు పర్యావరణ అనుమతులను పట్టించుకోకుండా అధికార యంత్రాంగాన్ని గుప్పిట్లో పెట్టుకుని రూ.కోట్లు బొక్కేశారు. చివరకు కోర్టులను కూడా మాయ చేసి రీచ్‌లను చెరపట్టి ఇసుకను టన్నుల్లో తవ్వి తరలించేశారు. ఒకవైపు స్థానికంగా ఇసుక అందక అల్లాడుతున్నా పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఇసుకపై దృష్టి సారించింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో బంగారంగా మారిన ఇసుక కష్టాలను తీర్చి ఇకపై పూర్తి స్థాయిలో ఉచితంగా అందుబాటులోకి తేచ్చేలా కూటమి ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇసుక బంగారం కాదు.. అందరికీ అందుబాటులో ఉండేలా చేసింది. ఉచితంగా ఇసుక అందివ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల కలెక్టర్లు కసరత్తు చేపట్టారు.

ఇసుక.. ఇక్కట్లకు తెర

ఐదేళ్ల కష్టాలు ఇక తీరినట్లే

- రేపటి నుంచి ఉచిత ఇసుక విధానం
- రీచ్‌లు, స్టాక్‌పాయింట్ల ఖరారుపై కలెక్టర్ల సమీక్ష
- రేపటి నుంచి మొదట వచ్చిన వారికి తొలిగా సరఫరా
- ఒకరికి రోజుకు 20 టన్నులు వరకు పరిమితి

నాడు దోపిడీ.. నేడు పారదర్శకంగా

ప్రకృతి వరప్రసాదమైన ఇసుక బంగారమైంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇసుకను దోచుకున్నారు. సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసి కోట్లు దండుకున్నారు. రీచ్‌ల పేరిట హడావిడి చేసి సామాన్యుడి నెత్తిన పెనుభారం మోపి ప్రభుత్వం చోద్యం చూసింది. ఇసుక దోపిడీ దెబ్బకు మధ్యతరగతి ప్రజలు ఇల్లు కట్టుకుందామన్న ఆలోచననే పక్కన పెట్టేశారంటే పరిస్థితి ఏవిధంగా తెలుసుకోవచ్చు. ఇక భవన నిర్మాణాల మీద ఆధారపడిన వేలాది మంది కార్మికులు పనులు లేక అల్లాడిపోయినా గత ప్రభుత్వం ఇసుక ఇక్కట్లపై దృష్టి సారించలేదు. కష్టనష్టాలకు ఓర్చి, అధిక మొత్తం చెల్లించి ఇసుకను కొనుగోలు చేసిన ఆ మొత్తాలు కూడా వైసీపీ నేతల జేబుల్లోకి చేరాయి తప్పితే ఖజానాకు జమ కాలేదు. ఏ చెల్లింపుల్లోనూ పారదర్శకత లేదు. ఏ రీచ్‌ల దగ్గర ప్రభుత్వ పర్యవేక్షణ లేదు. ఈ పరిస్థితుల్లో పూర్తి పారదర్శకంగా అందరికీ అందుబాటులో ఉండేలా ఇసుక విధానాన్ని కూటమి ప్రభుత్వం సోమవారం నుంచి అమలు చేయనున్నది. నేరుగా నగదు తీసుకునే అవకాశం లేకుండా లోడింగ్ ఛార్జీలను యూపీఐ/ఆన్‌లైన్‌లోనే చెల్లించేలా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇక ఎవరైతే స్టాక్‌యార్డు వద్దకు తొలిగా వస్తారో వారికే ముందు ఇసుకని సరఫరా చేస్తారు. లారీలను సీరియల్‌లో పెట్టించి లోడింగ్ చేయిస్తారు. ఆధార్‌ని ఎంట్రీ చేసుకుని ఒక్కో వ్యక్తికి రోజుకు 20 టన్నుల వరకు ఇసుక మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతిస్తారు. ప్రతీ స్టాక్ పాయింట్ వద్ద సీసీ టీవీ కెమెరాలను అమర్చుతారు. ఉచిత ఇసుక విధానాన్ని దుర్వినియోగపరిచేలా వ్యవహరించే వారిపై జరిమానాలు విధించేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

తప్పు చేస్తే పెనాల్టీల వసూలు

ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ మొత్తంలో పెనాల్టీలు వసూలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ట్రాక్టర్‌కు తొలిసారి అయితే రూ.10 వేల వరకు, రెండో సారి అయితే రూ.10001 నుంచి రూ.20 వేల వరకు పెనాల్టీ వసూలు చేస్తారు. 10 టైర్ల లారీకి తొలిసారి రూ.25 వేలు, రెండో సారి రూ.25,001 నుంచి రూ.50 వేల వరకు పెనాల్టీ విధిస్తారు. 10 టైర్ల కంటే ఎక్కువ కలిగిన లారీకి తొలిసారి రూ.50 వేలు, రెండోసారి రూ.50001 నుంచి రూ.లక్ష వరకు విధిస్తారు. ఇతర యంత్రాలకు తొలిసారి రూ.50 వేలు, రెండోసారి రూ.50001 నుంచి రూ.లక్ష వరకు పెనాల్టీ ఉంటుంది. ఎద్దుల బండికి తొలిసారి రూ.2 వేలు, రెండోసారి రూ.3 వేలు, ఆ తర్వాత కూడా చేస్తే రూ.5 వేల చొప్పున పెనాల్టీ విధిస్తారు. బిల్లులు ఉండి ఎక్కువ మోతాదులో ఇసుక తరలిస్తే మెట్రిక్ టన్నుకు రూ. 2 వేల పెనాల్టీ వసూలు చేయనున్నారు.

నాడు ఉత్తిత్తి కమిటీలు.. నేడు బాధ్యతాయుతంగా..

వైసీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన జిల్లా స్థాయి కమిటీలు ఇకమీదట క్రమం తప్పకుండా సమవేశమవడంతో పాటు ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించనున్నాయి. ఇదే సమయంలో బ్లాక్‌మార్కెట్‌పై కూడా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలతో ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమాలను నియంత్రించేలా ఎక్కడికక్కడ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. వైసీపీ పాలనలో ఇసుక అడ్డగోలు దోపిడీని అరికట్టడానికి పకడ్బందీ వ్యవస్థ అంటూ ఏమీలేదు. అన్నింటినీ అలంకారప్రాయంగా మార్చింది. తనిఖీల కోసమంటూ వైసీపీ తీసుకొచ్చిన సెబ్ విధానం అబాసుపాలైంది. రెవెన్యూ, సెబ్ విభాగాలకు సమన్వయం కొరవడడంతో పాటు వాటి మీద వైసీపీ నేతలు ఎక్కిస్వారీ చేయడంతో అవి తన ఉనికిని చాటుకోలేక పోయాయి.

గుంటూరు, బాపట్ల, జూలై 6 (ఆంధ్రజ్యోతి): గత టీడీపీ ప్రభుత్వంలో ఉచితంగా అందరికీ ఇసుకను అందుబాటులోకి తెచ్చి నిర్మాణరంగాన్ని ప్రోత్సహించగా.. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇసుక అందక నిర్మాణదారులు పనులు నిలిపేశారు.. కూలీలు పనులు లేక అలమటించారు. ఇసుకాసురులుగా మారిన వైసీపీ నేతలు రూ.కోట్లు కొట్టేశారు. ఇసుకను బంగారంగా మార్చేశారు. రీచ్‌ల పేరిట హడావిడి చేసి సామాన్యుడి నెత్తిన ఇసుక విషయంలో పెనుభారం మోపి ప్రభుత్వం చోద్యం చూసింది. వారి కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఐదేళ్ల ఇసుక కష్టాలకు చెక్‌పెడుతూ కూటమి ప్రభుత్వం సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చింది. ఈ క్రమంలో ఉచిత ఇసుకకు సంబంధించిన విధివిధానాలపై గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా యంత్రాంగాలు కసరత్తు ప్రారంభించాయి. శనివారం జిల్లా స్థాయి ఇసుక కమిటీలతో కలెక్టర్లు ఎక్కడికక్కడ సమావేశాలు నిర్వహించారు. మైనింగ్, కృష్ణానది సంరక్షక విభాగం, పోలీసు, రెవెన్యూ, రవాణా తదితర శాఖల అధికారులతో ఆయా జిల్లాల కలెక్టర్లు చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడెక్కడ ఇసుక స్టాక్ పాయింట్లు ఉన్నాయి, వాటిల్లో ఎన్ని మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉన్నది అనేది తెలుసుకున్నారు. తక్షణమే ఆయా స్టాక్ పాయింట్లను పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇసుక ధరని ఆదివారం నిర్ణయించి ప్రజలకు తెలియజేసిన అనంతరం సోమవారం నుంచి అందుబాటులోకి తీసుకొద్దామని చెప్పారు. ఆ మేరకు ఆయా శాఖలు ఏర్పాట్లు ప్రారంభించాయి. ఇసుక రవాణా ఛార్జీలను కిలోమీటర్‌కు ఎంత అనేది నిర్ణయం చేయాలని రవాణా శాఖ అధికారులకు కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక లోడింగ్, రవాణా ఛార్జీలు ఎంత అనేది ప్రకటిస్తారు. ప్రస్తుతానికి రీచ్‌ల జోలికి పోకుండా కేవలం స్టాక్‌యార్డుల్లో ఉన్న ఇసుకని ప్రజలకు ఉచితంగా సరఫరా చేయడం పైనే దృష్టి పెట్టాలని అధికారులు నిర్ణయించారు. రెవెన్యూ, పోలీసు, మైనింగ్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో బృందాలు ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుకని తరలించకుండా చర్యలు చేపట్టనున్నారు. కాగా త్వరలో ఎక్కడెక్కడ ఇసుక పూడిక తొలగించొచ్చు అనేది అధికారులు గుర్తిస్తారు. పట్టా భూముల్లో ఇసుక మేటలు వేసి ఉంటే వాటిని కూడా గుర్తించి అక్కడ ఇసుకని తీసి స్టాక్ పాయింట్ల వద్దకు చేరుస్తారు. వీటి వద్ద నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తారు. ప్రస్తుతానికి ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుకని తీసుకెళ్లేందుకు అనుమతిస్తారు. ఆయా ప్రాంతాల్లో చిన్న కార్యాలయాలు తెరిచి సిబ్బందిని అందుబాటులో ఉంచే అవకాశం ఉంది. పోలీసు, రెవెన్యూ విభాగాలు స్టాక్ పాయింట్ల వద్ద పర్యవేక్షించనున్నాయి. రెండు స్టాక్ పాయింట్లకు ఒకరు చొప్పున మైనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు.

వైసీపీ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన జిల్లా స్థాయి ఇసుక కమిటీలు ఇకమీదట క్రమం తప్పకుండా సమావేశమవడంతో పాటు ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించనున్నారు. ఇదే సమయంలో బ్లాక్‌మార్కెట్‌పై కూడా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలతో ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమాలను నియంత్రించనున్నారు. సోమవారం నుంచి కూటమి ప్రభుత్వం తీసుకురానున్న ఉచిత ఇసుక విధానంపై ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యుడి సొంతింటికలకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ఉపకరిస్తుందని, రోజువారీ పనిచేసుకుని బతుకునీడ్చే కార్మికుల ముఖాల్లో కూడా ప్రభుత్వ నిర్ణయంపై ఆనందం కనిపిస్తోంది.

మెట్రిక్ టన్ను ఇసుక రూ.192

అందుబాట్లో 2.39 లక్షల మెట్రిక్ టన్నులు

నరసరావుపేట(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆరు స్టాక్ యార్డుల్లో అందుబాటులో ఉన్న ఇసుకను రవాణా చార్జీ లేకుండా టన్నుకు రూ.192 డిజిటల్ పేమెంట్ ద్వారా నేరుగా చెల్లించి పొందవచ్చని కలెక్టర్ శ్రీకేష్ బాలాజీలత్కర్ తెలిపారు. జిల్లాలో 2,39,900.49 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. నూతన ఇసుక పాలసీపై శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ తన క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు నరసరావుపేట కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లత్కర్ మాట్లాడుతూ జిల్లాలోని వైకుంఠపురం స్టాక్‌యార్డులో 64,467, కోనూరులో 49,171, కొత్తపల్లిలో 24,393, మాదిపాడులో 75,878, వినుకొండలో 15,402, కొండమోడులో 10,588 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. లోడింగ్ చార్జీ టన్నుకు రూ.30, అడ్మిన్ చార్జీలు రూ.30, సీనరేజ్ చార్జీ రూ.88. రవాణా చార్జీ రూ.490గా నిర్ణయించారు. దీనికి జీఎస్‌టీ 18 శాతం అదనంగా చెల్లించాలి. వైకుంఠపురం, కోనూరు, మాదిపాడు స్టాక్ యార్డు నుంచి టన్నుకు రూ.191.52 చెల్లించాలని తెలిపారు. కొండమోడు యార్డు నుంచి రవాణా చార్జీలతో కలిసి టన్నుకు రూ.563.22, వినుకొండ యార్డు నుంచి టన్నుకు రూ.792.43 చెల్లించాలి. సోమవారం నుంచి ఆయా యార్డులతో పాటు డీసిల్టేషన్ పాయింట్ల నుంచి కూడా ఇసుక పొందవచ్చన్నారు. జిల్లాలో ఐదు డీసిల్టేషన్ పాయింట్లలో దాదాపు 3,59,000 మెట్రిక్ టన్నుల ఇసుక ఉందన్నారు. వైకుంఠపురంలో రెండు, ధరణికోట, దిడుగు, చామర్రు, మాదిపాడులో డీ సిల్టేషన్ పాయింట్లు ఉన్నాయని తెలిపారు. వీటి నుంచి టన్నుకు రూ.200 అదనంగా బోట్స్ మెన్ సొసైటీకి ఉత్పాదక ధర కింద చెల్లించి ఇసుక పొందవచ్చన్నారు. ఇసుక సమస్యలపై 18004256029కు కాల్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో డీఆర్వో వినాయకం, గనుల శాఖాధికారి నాగిని, ఏఎస్పీ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లత్కర్

రాజధానిలో ఇసుక కొండలు

- రీచ్‌లను పరిశీలించిన అధికారులు

తుళ్లూరు: రాజధాని పరిధిలోని గ్రామాల్లో అధికారులు ఇసుక కొండలను గుర్తించారు. మండల పరిధిలోని రాయపూడి, లింగాయపాలెం, తాళ్లాయపాలెం ఇసుక రీచ్‌లను అధికారులు శనివారం పరిశీలించారు. ఆయా రీచ్‌ల్లో ఉన్న నిల్వలను పరిశీలించారు. రాయపూడి రీచ్‌లో నీటి నుంచి ఇసుక తీసే అవకాశాలున్నాయని, మేటలు కూడా ఉన్నాయని అధికారులు గుర్తించారు. లింగాయపాలెంలో డ్రెడ్జింగ్ చేసి నిల్వ వేసిన నాలుగు భారీ ఇసుక లాట్లను పరిశీలించారు. తాళ్లాయపాలెం పుష్కరఘాట్ వద్ద డంప్ చేసిన ఇసుకను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దారు సుధీర్, ఎంపీడీవో శివన్నారాయణ, సర్వేయర్ రామాంజనేయులు, ఆర్ఐ భవానీకిరణ్, తుళ్లూరు సీఐ-2 అనురాధ, ఎస్ఐ అంకమ్మ, ఎస్ఈబీ సీఐ ప్రసన్నలక్ష్మి, ఎస్ఐ రాజేంద్ర, వీఆర్వో కోటేశ్వరావు తదితులున్నారు.

బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్టాక్‌పాయింట్‌లో ఉన్న ఇసుక నిల్వ



లింగాయపాలెం రీచ్‌లో నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుధీర్ , ఎంపీడివో సర్వే , ఎస్ఈబీ అధికారులు

పీహెచ్‌డీ.. రూ.10 లక్షలు

- ఏఎన్‌యూలో పట్టాలు, పదవుల అమ్మకం
- స్కాలర్స్ నుంచి వైవాకు రూ.వేలల్లో వసూలు
- వైసీపీ వారికే పదవులు..

అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు

చదివితే కాదు.. పైసలతో డిగ్రీలు

గుంటూరు(విద్య), జూలై 6: విద్యకు ఆలయంగా ఉండాల్సిన వర్సిటీలు వైసీపీ హయాంలో అక్రమాలకు అడ్డాగా మారాయి. పైసలు, వైసీపీ నేతల అండతోనే పదవులతో పాటు డిగ్రీలు కూడా పంపిణీ చేశారు. సాధారణంగా పీహెచ్‌డీ రావాలంటే ఏళ్లుగా ఆ అంశంపై పరిశోధనలు చేసి.. అందులో నిష్ణాతులుగా మారి.. వివిధ పరీక్షలు ఎదుర్కొని.. తమ మేధస్సుతో పలువుర్ని మెప్పించాలి. కానీ వైసీపీ హయాంలో అలాంటి వాటితో సంబంధం లేకుండానే యథేచ్ఛగా పీహెచ్‌డీల ప్రదానం జరిగింది. ఈ కోవలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కూడా చేరినట్లు విమర్శలు, ఆరోపణలున్నాయి. నాగార్జున విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగంలో రోజుకో కొత్త దందా వెలుగు చూస్తోంది. పీహెచ్‌డీ కోసం వచ్చే దరఖాస్తుదారులు వర్సిటీకి రూ.వేలల్లో ఫీజులతో పాటు గైడ్లకు లక్షలు ముట్టచెప్పినట్లు పలువురు స్కాలర్లు వాపోతున్నారు. కొంతమంది గైడ్‌లు థీసెస్ రాయించడానికి స్కాలర్స్ నుంచి రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేశారని సమాచారం. కొంతమంది గైడ్లు తాము చెప్పిన వారి దగ్గరే థీసెస్ రాయించమని స్కాలర్స్‌పై ఒత్తిడి తెచ్చి 50 శాతం తీసుకున్నట్లు సమాచారం. మరికొందరు థీసెస్ మీద సంతకాలకు రూ.3 లక్షల వరకు వసూలు చేశారని స్కా లర్స్ ఆవేదన. ఎడ్యుకేషన్ విభాగంలో ఓ అధికారికి రూ.10 వేలు ఇస్తేకానీ వైవాలో ప్రశ్నలు అడగరని ప్రచారం ఉంది. మరో అధి కారి కారు చార్జీలు, మూడు నక్షత్రాల హోటల్‌లో విందులంటూ స్కాలర్స్‌ను పిండేశారు. మరికొందరు వైవాకు హాజరు కావాలంటే రూ.20 వేలు ఇవ్వాలని హుకుం జారీ చేస్తు న్నారు. సెమినార్స్ సందర్భంగా రూ.5 వేల నుంచి రూ.25 వేలు దండుకుంటున్నారు. ఇలా వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందాలంటే రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చవుతున్నట్లు స్కాలర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



వీర విధేయులకే పదవులు..

వర్సిటీ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో ఒక్కరు తప్ప మిగతా అందరూ వైసీపీకి వీర విధేయులే అనే ప్రచారం ఉంది. టీడీపీ వారికి పదవులు ఇవ్వొద్దని ఓ మాజీ అధికారిణి వీసీకి లేఖ ఇచ్చినట్లు సమాచారం. మాజీ మంత్రి అండతో మరో అధికారిణి ప్రతి పనికి రేటు కట్టి వసూళ్లకు తెగబడుతున్నట్లు ఆరోపణ లున్నాయి. గతంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను బహిరంగంగా విమర్శించడం తోనే ఈమెకు పదవి దక్కినట్లు ప్రచారం.

అక్రమాలు ప్రశ్నిస్తే వేధింపులే..

ఎడ్యుకేషన్ విభాగంలో జరిగే అక్రమాలను పశ్నిస్తే వేధింపులకు గురిచేస్తున్నారని స్కాలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమందిపై అక్రమంగా కేసులు కూడా బనాయించారు. ఓ అధ్యాపకుడిపై అట్రాసిటీ కేసు పెడితేనే మీ బంధువుకు పీహెచ్‌డీ వస్తుందని డీఎస్పీ స్థాయి అధికారిని ఓ గైడ్ బెదిరించినట్లు సమాచారం. కుల సంఘాల నేతలతో దాడులు సర్వ సాధారణమయ్యాయని స్కాలర్స్ వాపోతున్నారు.

ట్యాంకర్ నీరు.. రూ. 600

- నరసరావుపేటలో నీటి దందా
- టెండర్ లేకుండానే తాగునీటి ట్యాంకర్లు
- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
- కూటమి ప్రభుత్వంలోనూ ఆగని అక్రమాలు

నరసరావుపేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): దాహార్తి తీర్చాల్సిన తాగునీరు.. కొందరికి సొమ్ములు సంపాదించి పెడుతోంది. మున్సిపాల్టీకి ఆదాయం తెచ్చి పెట్టాల్సిన నీటి సరఫరా కొందరి జేబులు నింపుతోంది. ట్రాక్టర్ ట్యాంకర్ నీరు రూ.400 నుంచి 600 వరకు విక్రయిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు చేతిలోకి నీటి సరఫరా వెళ్లిపోయింది. అధికారం మారినా నరసరావుపేట మున్సిపాల్టీలో నీటి దందా ఆగలేదు. అక్రమార్కులు మున్సిపల్ తాగునీటితో వ్యాపారం చేస్తున్నారు. మున్సిపల్ బంగళాలో ఉన్న రక్షిత ఓవర్ ట్యాంక్ నుంచి నీటిని ట్యాంకర్ల ద్వారా అక్రమంగా తరలించుకుపోతున్నా అధికారులకు పట్టడం లేదు. పట్టణంలో ఒక్క పూట మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ప్రకాష్‌నగర్ చివరి ప్రాంతాలకు సక్రమంగా తాగునీరు అందడంలేదన్న ఫిర్యాదులున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొంది. ఇదే అవకాశంగా ప్రైవేటు వ్యక్తులు మున్సిపల్ నీటిని యథేచ్ఛగా విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ట్యాంకర్‌కు రూ.200 చలానా చెల్లిస్తేనే నీటిని ఇచ్చేవారు. గత కొన్నేళ్లుగా ఈ విధానాన్ని అమలు చేయడం లేదు. మున్సిపాల్టీకి రెండు ట్రాక్టర్ ట్యాంకర్లు ఉన్నాయి. వీటిని మొక్కలకు, కొందరు అధికారుల ఇళ్లకు, కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా కోసం వినియోగిస్తున్నారు. మరో మూడు ట్యాంకర్లను టెండరు లేకుండానే లీజుపై మున్సిపాల్టీ ఏర్పాటు చేసింది. ఈ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు సంబంధించి లెక్కలు సరిగా నమోదు చేయడంలేదన్న ఆరోపణ లున్నాయి. రెండు ట్యాంకర్లకు మాత్రమే చలానా చెల్లించి నీటిని తీసుకు వెళుతున్నారు. సుమారు ఏడు ట్యాంకర్లు ద్వారా మున్సిపల్ ట్యాంకు నుంచి నీటిని తీసుకెళ్లి విక్రయించుకుంటున్నట్లు సమాచారం. వీరు ఒక్క రూపాయి కూడా మున్సిపాల్టీకి చెల్లించడంలేదని కార్యాలయ రికార్డులు తెలియజేస్తున్నాయి. ట్యాంకర్ తీసుకురావడం వారే వాల్ తిప్పుకోవడం అలవాటుగా మారింది. అదేమని అడిగే అధికారే లేరు. చలానా అడిగితే ట్యాంకర్ల నిర్వాహకులు ఉద్యోగులపై రుబాబు చేస్తున్నారు. నాడు వైసీపీ హయాంలో అక్రమ నీటి వ్యాపారం పెద్దఎత్తున జరగ్గా టీడీపీ అధికారంలోకి వచ్చినా నీటి దందా కొనసాగుతుండటం గమనార్హం.



- ట్యాంకర్‌కు నింపుతున్న మున్సిపల్ తాగు నీరు

డయల్ యువర్ ట్యాంకర్‌తో ఆదాయం

పట్టణంలో జరిగే పలు ఫంక్షన్లకు మున్సిపల్ నీటిని అక్రమంగా విక్రయిస్తున్నారు. ఎవరికైనా ట్యాంకర్ ద్వారా నీరు అవసరమైతే మున్సిపాల్టీలో చలానా చెల్లించాలి. అయితే ఇది అమలు కావడం లేదు. చలానా పద్ధతిని అమలు చేస్తే అక్రమాలను నిరోధించవచ్చు. డయల్ యువర్ ట్యాంకర్ పద్ధతిని అమలు చేస్తే మున్సిపాల్టీకి ఆదాయం సమకూరుతుందన్న వాదన ఉంది. ఒక రేటు నిర్ణయించి, డయల్ యువర్ ట్యాంకర్‌కు కాల్ అనంతరం సదరు మొత్తం చెల్లిస్తే ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానం అమల్లోకి తీసుకువస్తే అక్రమాలకు చెక్ పెట్టవచ్చన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

అందర్నీ కడుపుబ్బా నవ్వించే డార్లింగ్



నిర్మాతలుగా 'హను-మాన్' చిత్రంతో సూపర్‌హిట్ అందుకున్నారు కె.నిరంజన్‌రెడ్డి, చైతన్య. లేటెస్ట్‌గా ప్రియదర్శి, నభానటేశ్ జంటగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'డార్లింగ్' చిత్రాన్ని నిర్మించారు. 'వై దిస్ కొలవెరీ' అనేది ఉప శీర్షిక. అశ్విన్ రామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 19న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చైతన్య మీడియాతో చిత్ర విశేషాలను పంచుకున్నారు.

'కపుల్స్ మధ్య జరిగే సంఘటనలని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నమే ఈ సినిమా. యూత్, ఫ్యామిలీ ఇలా..ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకునేలా సినిమాను దర్శకుడు తీర్చిదిద్దారు. ఇందులో కథానాయకుడి పాత్ర చాలా అమాయకంగా.. కథానాయిక పాత్ర చలాకీగా ఉండాలి. ఈ పాత్రలకి ప్రియదర్శి, నభానటేశ్ సరిపోతారని అనిపించి వారిని తీసుకున్నాం. సినిమాలో ఇద్దరి క్యారెక్టర్లకీ సమ ప్రాధాన్యత ఉంటుంది. వినోదంతో పాటు భావోద్వేగాలని సమపాళ్లలో మిక్స్ చేసి తీసిన ఈ సినిమాలో.. హీరో హీరోయిన్ల మధ్యన వచ్చే సన్నివేశాలు అందరినీ కడుపుబ్బా నవ్విస్తాయి. వివేక్ సాగర్ సంగీతం సినిమాకు స్పెషల్ హైలైట్. 'హను-మాన్'కు సీక్వెల్‌గా వస్తున్న 'జై హనుమాన్' సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్‌లో ఉంది. ఈ సినిమాలో హనుమంతుడి పాత్రలో ఎవరు నటిస్తారనేది మాత్రం సస్పెన్స్" అని చెప్పారు.

అనాథలే స్టార్స్

సంజయ్ శ్రీరాజ్‌ను హీరోగా, ప్రియా శ్రీనివాస్ హీరోయిన్‌గా నటించిన 'గల్లీ గ్యాంగ్ స్టార్స్' చిత్రం ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు ధర్మ మాట్లాడుతూ 'నెల్లూరులో చిత్రాన్ని నిర్మించాం. ఓ గల్లీలో నివసించే అనాథలు ఎదుర్కొనే సమస్యలను



చిత్రంలో వివరించాం' అని చెప్పారు. చిత్ర నిర్మాత డాక్టర్ అరవేటి యశోవర్ధన్ మాట్లాడుతూ 'క్రైమ్ డ్రామా చుట్టూ చిత్రకథ నడుస్తుంది. ఇందులో నాలుగు పాత్రలు ప్రముఖంగా ఉంటాయి. అనాథలైన వారి జీవితాలు ఎలా ఎవరి వల్ల మలుపు తిరిగిందో చూపించాం. మాస్ ఆడియన్స్‌కు నచ్చేసినిమా ఇది' అని చెప్పారు.

దర్శకధీరుడిపై డాక్యుమెంటరీ



దర్శకధీరుడు రాజమౌళిపై ఓ డాక్యుమెంటరీ తెరకెక్కుతోంది. రాఘవ్ ఖన్నా దర్శకత్వంలో 'ద మోడరన్ మాస్టర్స్' పేరుతో ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ డాక్యుమెంటరీని నిర్మిస్తోంది. ఆగస్టు 2న ఇది విడుదల కానుంది. దర్శకుడిగా రాజమౌళి ప్రయాణాన్ని.. ఆయన ఇండియన్ సినిమాపై చూపిన ప్రభావాన్ని ఇందులో చూపించనున్నారు. ఈ డాక్యుమెంటరీలో రాజమౌళి గురించి ఆయన బంధుమిత్రులు, దర్శకులు జేమ్స్ కామెరూన్, రుస్సో బ్రదర్స్, హీరోలు రానా, ప్రభాస్ తమ అభిప్రాయాలను తెలియజేయనున్నారు.

బడ్డీ హార్ట్ టచింగ్ సాంగ్



అల్లు శిరీష్ నటించిన తాజా చిత్రం 'బడ్డీ' ఈ నెల 26న విడుదల కానుంది. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని జ్ఞానవేల్ రాజా, అధన నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకుడు. ఈ సినిమా నుంచి 'చూసాలే నాలో నీ కలనే.. దాచాలే దాచాలే నాలో ఆ కలనే' అంటూ సాగే ఈ హార్ట్ టచింగ్ సాంగ్‌ను సాయి హేమంత్ రాశారు. సంగీత దర్శకుడు హిప్ హాప్ తమిళ స్వరపరిచి ఐరా ఉడిపితో కలసి పాడారు. గాయత్రి భరద్వాజ్, అజ్మల్, అమీర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేశ్‌కుమార్ తదితరులు నటించిన ఈ చిత్రానికి నేహా జ్ఞానవేల్ రాజా సహ నిర్మాత.

ఆధారాలు సమర్పించండి..



హీరో రాజ్‌తరుణ్‌పై ఫిర్యాదు చేసిన మహిళకు నోటీసులు

సినీ హీరో రాజ్‌తరుణ్ తనను మోసగించాడంటూ ఫిర్యాదు చేసిన లావణ్య అనే మహిళకు నార్సింగ్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆమె ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన ఆధారాలను విచారణ నిమిత్తం తమకు సమర్పించాలని నోటీసులో పేర్కొన్నారు. లావణ్య ఆధారాలు సమర్పిస్తేనే ఈ కేసు దర్యాప్తులో పురోగతి ఉంటుంది. లేదంటే కోర్టు అనుమతితో పోలీసులు కేసును చట్ట ప్రకారం మూసివేస్తారు.

శేఖర్ కమ్ముల చేతుల మీదుగా...



సాయితేజ కల్వకోట, పావని కరణమ్ జంటగా నటిస్తున్న చిత్రం 'పైలం పిలగా'. తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ హాస్యభరిత వ్యంగ్య చిత్రాన్ని యాడ్ ఫిల్మ్‌మేకర్ ఆనంద్ గుర్రం దర్శకత్వంలో రామకృష్ణ బొడుల నిర్మించారు.శుక్రవారం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సోడు సోడు' పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల లాంచ్ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ కమ్ముల మాట్లాడుతూ 'ఈ పాటకు మంచి సాహిత్యంతో పాటు ఆకట్టుకునే సంగీతం తోడైంది' అని చెప్పారు. 'పూర్తి స్థాయి కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రమిది" అని నిర్మాత రామకృష్ణ బొడుల తెలిపారు. ఈ పాటకు ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి సాహిత్యం అందించగా, యశ్వంత్ నాగ్‌నారు సంగీతం అందించారు. ఈ చిత్రానికి ఎడిటర్: రవితేజ కుర్మన, డీఓపీ: సందీప్ బొద్దుల.

దిక్సూచి

ఇంజనీరింగ్ వెబ్ కౌన్సెలింగ్ జాగ్రత్తలు

తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ప్రవేశాలకు ఉద్దేశించినకౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. టీజీఈఏపీ సెట్/ఏపీ ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంక్ వస్తే ఇబ్బంది ఏమీ లేదు. కోరుకున్న కాలేజీలో, అనుకున్న బ్రాంచీలో సులువుగా సీటు పొందవచ్చు. మధ్యస్థంగా ర్యాంకు వచ్చిన అభ్యర్థులకే కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ఎలా చేస్తే, మంచి కాలేజీలో, కోరుకున్న బ్రాంచీలో సీటు వస్తుందన్నది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎదురయ్యే ప్రశ్న. ఈ విషయంలో నిపుణుల మాటేమిటో చూద్దాం.



ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలైనప్పుడు ఇరవై నుంచి ముప్పయ్ ఆప్షన్లు పెట్టుకుంటే చాలు అని ఎక్కువమంది విద్యార్థులు అనుకుంటారు. అయితే అది తప్పని కౌన్సెలింగ్ నిర్వాహకులు పదేపదే చెబుతున్నారు. నిజానికి వందల కొద్ది ఆప్షన్లు పెట్టుకునే అవకాశం ఉంది. అలాంటప్పుడు కేవలం కొన్ని ఆప్షన్లు మాత్రమే పెట్టుకుంటే, నష్టం జరిగే అవకాశమే ఎక్కువ. ముఖ్యంగా పెద్ద సంఖ్యలో ర్యాంకు వచ్చినప్పుడు విద్యార్థులు కనీసం రెండు, మూడు వందలు, వీలైతే అంతకన్నా ఎక్కువ ఆప్షన్లు పెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పకుండా వస్తాయన్న వాటికితోడు, అటూ ఇటూగా రావడానికి అవకాశం బాగా ఉన్న కాలేజీలు, బ్రాంచీలను కూడా ఎంచుకోవాలి. ప్రత్యేకించి మనకు రాదనుకున్న బ్రాంచ్ లేదా కాలేజీకి ఎవరూ ఆప్షన్ పెట్టుకోని పక్షంలో పరిస్థితి అనుకూలిస్తే మనకే దక్కవచ్చు.

అవకాశం ఒక్కసారే: ర్యాంక్ పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ మంచి కాలేజీలు, కోర్సుల విషయంలో రాజీ పడాల్సిన పని లేదు. మనకు నచ్చిన కాలేజీ లేదంటే కోర్సు నుంచి ఆప్షన్లు ఆరంభించవచ్చు. ర్యాంకుల ఆధారంగా మాత్రమే సీట్ల కేటాయింపు ఉంటుంది. అంటే మొదటి ర్యాంక్ తరవాత రెండో ర్యాంక్ క్యాండిడేట్ ఇచ్చుకున్న ఆప్షన్ల ఆధారంగా అలాట్‌మెంట్ ఉంటుంది. ఉదాహరణకు వందో ర్యాంక్ వచ్చిన అభ్యర్థి ప్రత్యేకించి నచ్చిన కాలేజీలను తనిష్టం వచ్చిన రీతిలో పెట్టుకున్నాడని అనుకుందాం. ఆ అభ్యర్థికి ఆర్డర్ ఆఫ్ మెరిట్ ప్రకారం సీటు కేటాయింపు జరుగుతుంది. అంటే ఆ వ్యక్తిని వందో అభ్యర్థిగా పరిగణిస్తుంది. తనకు ముందున్న 99 మందికి సీట్ల కేటాయింపు పూర్తయ్యాక ఇతని వంతు వస్తుంది. అప్పుడు సీటు కేటాయింపు ఆ వ్యక్తి పెట్టుకున్న మొదటి ఆప్షన్ నుంచి ఆరంభమవుతుంది. ఆప్షన్ నెంబర్ 1, 2, 3.. అలా మొదలవుతుంది. ఆప్షన్ 30 దగ్గర క్లిక్ కావచ్చు. లేదంటే 200 వద్ద క్లిక్ కావచ్చు. ఆ ఆప్షన్‌గా పెట్టుకున్న కాలేజీ, కోర్సులో సీటు లభిస్తుంది. వందో వ్యక్తిగా మాత్రమే ఆ అభ్యర్థికి కేటాయింపు ఆరంభమవుతుంది. ముఖ్యంగా ఈ వెబ్ కౌన్సెలింగ్‌లో గరిష్ఠంగా ఆప్షన్లకు అవకాశం ఇవ్వడం అందుకోసమేనని గుర్తించాలి. అసలు ఒక్కరూ ఆప్షన్ పెట్టుకోనందున కొన్ని సీట్లు మిగిలిపోయాయని చెబుతూ ఉంటారు. అలాగే ఒక్కరు కూడా చేరని కాలేజీలు లేదా బ్రాంచీల వివరాలను కౌన్సెలింగ్ నిర్వాహకులు అధికారికంగానే ప్రకటిస్తుంటారు. ఆ కాలేజీలు లేదా ఆ గ్రూపులు కొన్ని అంత డిమాండ్ లేనివి కావచ్చు. అలాగే డిమాండ్ ఉన్నప్పటికి రాదని కొందరు ఆప్షన్లుగా ఇచ్చుకుని ఉండకపోవచ్చు. కారణం ఏమైనా ఆ సీట్లు మొదటి రౌండ్‌లో మిగిలిపోయాయన్నది వాస్తవం.

మొదటి అవకాశమే మంచిది: ఇలాంటి వెబ్ కౌన్సెలింగ్‌లో తొలి ఎంపికే కీలకం. రెండోసారి కౌన్సెలింగ్‌కు అవకాశం ఇచ్చినప్పటికీ, అప్పుడు ఛాన్స్‌లు తక్కువ. కేవలం మిగిలిన సీట్లకు మాత్రమే పోటీపడాల్సి వస్తుంది. అందువల్ల మొదటి కౌన్సెలింగ్ సమయంలోనే కొద్దిగా తెలివిగా వ్యవహరించాలి.

లాస్ట్ ఇయర్ కటాఫ్ చూడాలి: కాలేజీలు, సీట్లవారీగా గత ఏడాది కేటాయింపు సమాచారం చూస్తే మంచిది. అయితే ఇది కేవలం గైడింగ్ ఫ్యాక్టర్ మాత్రమే. ఈ ఏడాది కూడా అదే మాదిరిగా కేటాయింపు జరగాలని లేదు. ప్రత్యేకించి ప్రసిద్ధ కాలేజీల్లో మాత్రం ర్యాంకింగ్‌లో కొద్దిగా అటూ ఇటూగా మాత్రమే మారుతుంది.



ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు
రాయపూర్ ఎన్ఐటి డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్

ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** జూలై 7 వరకు
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జూలై 10 వరకు
- **వెబ్ ఆప్షన్స్:** జూలై 8 నుంచి 12
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** జూలై 13
- **సీట్ల అలాట్‌మెంట్:** జూలై 16
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** జూలై 17 - 22
- **తరగతులు ప్రారంభం:** జూలై 19 నుంచి
- **వెబ్‌సైట్:** cets.apsche.ap.gov.in/

తెలంగాణ

ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్:** జూలై 12 వరకు
- **సర్టిఫికెట్ వెరిఫికేషన్:** జూలై 6 నుంచి 13 వరకు
- **వెబ్ ఆప్షన్స్:** జూలై 8 నుంచి 15 వరకు
- **ఆప్షన్ల ఫ్రీజింగ్:** జూలై 15
- **సీట్ల అలాట్‌మెంట్:** జూలై 19
- **సెల్ఫ్ రిపోర్టింగ్:** జూలై 19 - 23
- **వెబ్‌సైట్:** tgeapcet.nic.in

జయశంకర్ వర్సిటీలో పాలిసెట్ ప్రవేశాలు

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ(పీజేటీఎస్ఏయూ)- వ్యవసాయ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. తెలంగాణ పాలిసెట్ 2024 (అగ్రికల్చర్ స్ట్రీమ్) ర్యాంక్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో 260 సీట్లు, అనుబంధ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 540 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు నిర్దేశించారు. గ్రామీణ పాఠశాలల్లో కనీసం నాలుగేళ్లు చదివిన విద్యార్థులకు ప్రతి ప్రోగ్రామ్‌లో 60 శాతం సీట్లు కేటాయించారు. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి.

కౌన్సెలింగ్ షెడ్యూల్: తెలంగాణ పాలిసెట్ 2024(అగ్రికల్చర్ స్ట్రీమ్)లో 447 నుంచి 19998 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 10న, 20015 నుంచి 46924 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 11న, 47062 నుంచి 68151 మధ్య ర్యాంక్‌లు సాధించినవారు జూలై 12న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. కౌన్సెలింగ్ ప్రక్రియ ఉదయం తొమ్మిదిన్నరకు ప్రారంభమౌతుంది.

- **కౌన్సెలింగ్ వేదిక:** యూనివర్సిటీ ఆడిటోరియం, పీజేటీఎస్ఏయూ క్యాంపస్, రాజేంద్రనగర్, హైదరాబాద్
- **ఎంపికైన అభ్యర్థులు చెల్లించాల్సిన ఫస్ట్ సెమిస్టర్ ఫీజు:** యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో రూ.19,460; ప్రైవేట్ అనుబంధ కళాశాలల్లో రూ.22,210.
- **వెబ్‌సైట్:** www.pjtsau.edu.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/r1mnRyKలో చదవండి.

రాజధానిలో జంగిల్ క్లియరెన్స్‌కు సీఆర్‌డీఏ టెండర్లు

● ఈ వారంలో పనులు ప్రారంభం ● నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలి

తుళ్లూరు, జూలై 6: ప్రజారాజధానిగా ప్రపంచస్థాయిలో గుర్తుండిపోవాల్సిన అమరావతిని సీఎం జగన్ రెడ్డి మూడు రాజధానులని అక్కడి నిర్మాణాలను పాడుబెట్టాడు. రైతులిచ్చిన భూముల్లో ప్లాట్లను అభివృద్ధి చేయాల్సి ఉండగా అడవిని చేశాడు. ఇప్పుడు దానిని క్లియర్ చేయాటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ముందు జంగిల్ క్లియరెన్స్ చేస్తే ఎక్కడ నుంచి పనులు మొదలు పెట్టాలో అర్థమవుతుందని ఇటీవల రాజధానిలో పర్యటించినప్పుడు ఆయన అన్నారు. వెంటనే సీఆర్డీఏ అధికారులు రాజధానిలో ముఖ్యమైన రోడ్ల పక్కన అలుముకున్న ముళ్లకంపను తొలగించారు. ఈ తరువాత రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేయటానికి టెండర్లు పిలిచారు. మొత్తం రాజధాని 29 రెవెన్యూ గ్రామాల్లో 26 వేల ఎకరాల్లో కంప తొలగించే ప్రక్రియ వారం రోజుల్లో ప్రారంభం కానుంది. అందుకు 30 కోట్లకు టెండర్లు ఆహ్వానించారు. పెద్దపెద్ద కంపెనీలే టెండర్లు దక్కించుకోనున్నాయి. 30 రోజుల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. రైతుల ప్లాట్లలో రోడ్లను కూడా పూర్తి చేయటానికి జంగిల్ క్లియరెన్స్ అనేది ప్రధానంగా ఉంది. ఆ పనులు పూర్తయితే రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు చేయటానికి సీఆర్డీఏ సన్నాహకాలు చేసుకుంటుంది. వైసీపీ ప్రభుత్వంలో పారిపోయిన నిర్మాణ కంపెనీలను పిలిచి అభివృద్ధి పనులు వేగవంతం చేయించటానికి సీఆర్డీఏ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఉద్యోగావకాశాలు

→ మంగళగిరి పరిసర ప్రాంతాలలో ప్రముఖ పురుగు మందు కంపెనీలో పని చేయుటకు యువకులు కావలెను. Q: డిగ్రీ, జీతం : 15000, TA+DA_3000, (టూ వీలర్ కావలెను). సంప్ర॥ 81850 46367. AJG-191610

→ సెంట్రల్ కేఫ్ లక్ష్మి, జిన్నాటవర్ సెంటర్, గుంటూరు నందు మేనేజర్‌గా పనిచేయుటకు కావలెను. జీతం : 12,000/- ఆధార్ కార్డుతో సంప్రదించండి ఫోన్ : 0863-2222755, 7793946666. AJG-184620

→ సేల్స్‌మెన్స్ & హెల్పర్స్ గుంటూరులోని ప్రముఖ క్లాత్ షాపు నందు పనిచేయుటకు కావలెను. సిటీ లోకల్ వారికి అధిక ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9866030722. AA-882

→ దయాగ్నస్టిక్స్ డిస్ట్రిబ్యూటర్‌కి సేల్స్ ఎగ్జిక్యూటివ్ అర్హత : డిగ్రీ / MBA ఆసక్తి కలిగిన వారు సంప్ర॥ టూ వీలర్ ఉన్న వారికి ప్రాధాన్యత. ఫోన్ నెంబర్ : 7013786366. RK-1244

→ దయాగ్నస్టిక్స్ డిస్ట్రిబ్యూటర్ దగ్గర పనిచేయుటకు అనుభవం కలిగిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సిటీలోని వారికి ప్రాధాన్యత. ఫోన్ నెంబర్ : 7013786366. RK-1246

→ WANTED WORKERS AND SUPERVISERS (Super markets, Hotels, Restaurents, Factories, Construction Companys) ✆ 91210 57233. AJB-423

→ మంగళగిరి హైవే నందు గల హోటల్ మరియు లాడ్జిలో రిసెప్షన్ నందు పనిచేయుటకు యువకులు కావలెను. భోజనం + వసతి సౌకర్యం కలదు. సెల్ : 9966846756, 7801062777. AJG-191198

→ తెనాలిలో RR ఫర్నీచర్ షాపు నందు పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత : 10th, సంప్ర॥ సెల్ : 9966029044 AJG-191362

→ గుంటూరులోని అడ్వకేట్ ఆఫీస్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ఫోన్ : 93469 83822 RK-1237

→ గుంటూరులోని ప్రముఖ కంపెనీకి కారు డ్రైవర్ కావలెను. కనీసం 10 సం.ల అనుభవం కలిగి హై ఎండు కారు నడపగల డ్రైవర్ కావలెను. సంప్ర॥ 9133399258, 83410 47069. SJA-119

→ వార్డెన్ కావలెను. 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను చదివిస్తూ వారి బాగోగులు చూడుటకు వార్డెన్ కావలెను. అన్ని వసతులతో కూడిన జీతం. శ్రీ రఘుమేంద్ర విద్యాసంస్థలు, కరిచేడు, ప్రకాశం జిల్లా. 9490327336 AJO-190344

వరుడు కావలెను

→ బలిజ / రెండో పెళ్లి / 38 / 5"3 / M.sc / గవర్నమెంట్ ఎంప్లాయ్ / అందమైన వధువు తగిన వరుడు కావలెను. అన్ని కులాల వారి పెళ్లి సంబంధాల కొరకు సంప్రదించండి. కోట రవినాయుడు, మధుసృష్టి మ్యారేజెస్. సెల్ : 93921 92193 AJO-183940

అమ్మకము

→ వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ దగ్గర, మెయిన్ రోడ్ ఫేస్, 300 చ.గ. కమర్షియల్ బిట్ అమ్మబడును. ఉత్తరం ఫేస్, నెలకు 50 వేలు ఇన్కమ్, Ph:9912887337. AJG-191609

→ సత్తెనపల్లి పట్టణములో మహేశ్వరి బార్ & రెస్టారెంట్ బిల్డింగ్ (22.5X120) ఉత్తరం, దక్షిణం 30 అ॥ రోడ్ గల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ఫోన్ : 9573711108. AJG-191022

రియల్ ఎస్టేట్

→ గుంటూరు, బెజవాడ, Hyd, మంగళగిరి, కాజా, పెదకాకాని, గోరంట్ల, లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, OK సిటీ, మెగా సిటీ, రాజధాని ఫ్లాట్స్, పొలాలు అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ 86390 01165, 98494 73838. AJG-191460

→ అమరావతి రాజధాని పరిధిలో లింగాపురం, చావపాడు, కంతేరు, లాం, పెద్దపరిమి ప్రాంతాలలో CRDA అప్రూవ్డ్ & నాన్ అప్రూవ్డ్ ప్లాట్లు అతి తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. రేట్లు పెరగకముందే త్వరపడండి. సంప్ర॥ 88863 55955, 88868 55355. AJG-184775

→ AP, రాజధాని అమరావతి తుళ్ళూరుకి 8KM లో గజం 8000/-, మంగళగిరికి 3KM లో గజం, 12,000/-, కమర్షియల్ ఫ్లాట్ 20 లక్షలు, 15,000/- రెంటు, లోన్ కలదు. సంప్ర॥ 96035 30555. AAA-9262

→ గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, లాం, ఇన్నర్ రింగ్‌రోడ్, అమరావతి రాజధాని పరిధిలో పొలములు, ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించగలరు. కె. రాజా. 9169446789. SAAA-762

→ శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొన॥, అమ్మ॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళి నగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సంప్ర॥ 98490 38672, 81869 46260. AJG-191274

→ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, వెనిగండ్ల, అగతవరప్పాడు, పెదకాకాని, కొప్పురావూరు, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ. సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. ఫోన్ : 73823 96677 SAAA-763

→ AP రాజధాని అమరావతి మరియు విజయవాడ పరిసర ప్రాంతాలలో 100 అడుగుల రోడ్డును ఆనుకొని లే అవుట్లో ఇన్‌స్టాల్‌మెంట్లో ప్లాట్లు, అపార్టుమెంట్లు డెవలప్‌మెంట్ స్థలాలు, పొలాలు కొరకు సంప్ర: 95819 99555. AJB-194521

→ AP రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించగలరు. (నో మీడియేటర్స్) ✆ 81429 75999. AJB-194779

కొనబడును

→ పాత విపుల మాస పత్రికలు మరియు పాత అపరాధ పరిశోధన (అపన) మాస పత్రికలు కొనబడును. సంప్రదించండి : 9502973568 (WhatsApp also) AJG-191123

స్థలం అమ్మకము

→ గుంటూరు - తెనాలి రోడ్ వెజండ్ల గ్రామ పరిధిలో 28362 చ॥గ॥ వ్యవసాయేతర స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్ : 9347656053. AJG-191196

→ బాపట్ల జిల్లా దైవాలరావూరు గ్రామం (మేదరమెట్ల దగ్గర) ఎ.19.0 సెం. వ్యవసాయ భూమి అమ్మబడును. సం.నం. 9989157441 / 9908862323 AJH-002486

PLOT FOR SALE

→ తెనాలికి దగ్గరలో ఉన్న కొలకలూరు గ్రామములో తెనాలి - గుంటూరు మెయిన్ రోడ్‌కి అతి దగ్గరలో ఇండ్ల మధ్యలో 9 సెంట్ల కార్నర్ ప్లాట్ అమ్మకు కలదు. సంప్ర॥ 94901 73239, 9699803803. AAA-9485

→ అమరావతి రోడ్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (Lam) ఎదురు వేగంగా నిర్మాణము జరుగుచున్న Villas / Open Plots వెంచర్‌లో E/W ఫేసింగ్ Plots అమ్మకానికి కలవు. సంప్ర॥ 63097 63997. RK-1220

→ రాజధాని, అమరావతి-ధరణి కోట బుద్ధుని విగ్రహానికి దగ్గరలో MSL డెవలపర్స్ వారి బృందావనం, CRDA అప్రూవల్ లే అవుట్‌లో 317 చ.గ నుండి 632 చ.గ.ల వరకు ఓపెన్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 99485 58089. AJG-71

→ హైదరాబాద్ హయత్‌నగర్, కుంట్లూరు, పసుమాముల, గౌరెల్లి, తారామతి పేట్, పెద్ద అంబర్ పేట, అబ్దుల్లాపూర్, పోచంపల్లి శ్రీమిత్ర, కోహెడల్లో ప్లాట్లు కొనబడును. సెల్ : 9391125860/ 9866288866 AJH-002431

ఇల్లు అమ్మకము

→ అమరావతి మ్యూజియం దగ్గర 200 చ॥గజాలలో నిర్మించిన తూర్పు, పడమర ఫేసింగ్ కలిగిన ఇల్లు అమ్మబడును. సంప్రదించండి సెల్ నెం: 9959838374 AJG-191476

→ రాజధాని అమరావతి తాడికొండలో 175 గజాల్లో 4 అంతస్తుల బిల్డింగ్ మూడు 2BHKs, పెంట్ హౌస్, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకానికి కలదు. సంప్ర॥ 7989666680. AJG-191148

→ తెనాలి సంఘం జాగర్లమూడి 156 గ.లలో నూతనంగా నిర్మించి గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త డాబా ఇల్లు అమ్మకమునకు కలదు. సెల్ : 9949619655. AJG-191359

FLAT FOR SALE

→ గుంటూరు, బ్రాడీపేట 6/7, ఎం.జి.హై స్కూల్ వెనుక, రాజ్యలక్ష్మి శారద నివాస్ Flt.No: 3C, 1200 Sft (కామన్ కలిపి), 1100 Sft ప్లింత్ ఏరియా, 2bhk- జనరేటర్, లిఫ్ట్, 4 వీలర్ పార్కింగ్, టూ వీలర్ పార్కింగ్, సిసి టివి సౌకర్యం కలవు. సంప్ర॥ 9705908024. AJG-191132

→ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ॥అ॥ల 3BHK ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై, సంప్ర॥ 79894 56509, 95427 57575. AAA-9243

→ గుంటూరు, కొరిటెపాడు సాయిబాబా రోడ్, 4వ లైన్‌లో శ్రీభార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2BHK & 1660 3BHK ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు ఆక్యూపై, సంప్ర॥ 79894 56509, 95427 57575. AAA-9242

అద్దెకు

→ GNT - VJA, NH-16 Hi-Way, T-Junction, Between tollgate Murugan (మంగళగిరి కాజా) G+2 = 5350 Sft, Lift, Parking, Rent - Sale. Cont : 6302114341. AJG-191482

→ గుంటూరు సిటీలోని అమరావతి రోడ్డులో లిఫ్ట్, పార్కింగ్ సౌకర్యంతో G+3 కమర్షియల్ స్పేస్‌తో అద్దెకు కలదు. సంప్ర॥ 9247584261. AJG-191473

→ గుంటూరు, బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో అమరావతి ఫుడ్ కోర్టు పైన 2వ ఫ్లోర్‌లోని షాపు వ్యాపారములకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 7036430653, 7993564165. AJG-191503

బోర్ వెల్స్

→ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరకు వేయబడును. సంప్ర॥ హరిహర మహల్ ఎదురుగా L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-9484

చెదల నివారణ

→ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజార్, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 SAAA-754

బిల్డింగ్ డిమాలిష్

→ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449. AJG-191502

→ పాత బిల్డింగ్‌లు, పెంకుటిళ్లు, రేకుల షెడ్లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. వెంటనే సంప్ర॥ 97032 90782, 9700442419 SAAA-757

పోయినవి

→ రొంపిచర్ల మండలం, కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన గరికపాటి, సత్యనారాయణ S/o. సుబ్బారావుకి చెందిన పాస్‌పోర్టు నెం. R1616431 పోయినది. జూలై 1, 2024 తేదీన నర్సరావుపేట వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఫోన్ నెం: 8897461777కు తెలుపగలరు. AJG-191422

జ్యోతిష్యాలయము

→ హస్తసాముద్రికము (హ్యాండ్-రీడింగ్) ప్రశ్నా జాతకము - గృహ వాస్తు నాకు సాధ్యమైన వరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి, చినరావూరు పార్కు వద్ద, తెనాలి, సెల్ : 9441452404 AJG-191199

మీ సర్టిఫికెట్స్ పోయినవా ?

→ మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికెట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్, స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 98491 85616. AJG-191534

SPOKEN ENGLISH

→ ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు : సులభంగా మాట్లాడండి 5 రోజులు ఆఫ్ / ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా రేపటి నుండి హాజరుకాండి, ప్రామాణిక 10/4, అరండల్‌పేట, మాలకొండయ్య కాలనీ, గుంటూరు. సెల్ : 94405 39029. AJG-191472

EDUCATION

→ AP State Scholarship Eligible Students pay small admission fee and Join B.Sc Com Sciences - learn Python, B.Sc Electronics - Learn CMOS VLSI, B.Com Comp App - Learn Tally, BA Economics / History / Special English - Learn MS Office, PLNM (Prabhala) Degree College, Opp. Acharya Nagarjuna University Mens Hostel, Cont: 91774 08565. AJG-191481

→ ఓపెన్ 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA లకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. సెల్ : 73967 55801. NAM-93

→ డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్ / డైరెక్ట్ డిగ్రీ/ పీజీ/ రెగ్యులర్ / డిస్టెన్స్ కోర్సులు Diploma / B.Tech/ M.Tech / all Degrees/ MBA / MCA / LLB / D.Ed / B.Ed / M.Ed / M.Phil / PhD / ఒకేషనల్ / పారా మెడికల్ / ఫార్మసీ / ANM/ GNM / Ag.BSc / MBBS/ 100% Pass గ్యారెంటీ కోచింగ్, సంప్ర॥ 9032581694. AJG-191024



సైనికుడు షేక్ రజ్జుబాషాకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఆర్మీ అధికారులు తదితరులు

సైనిక లాంఛనాలతో బాషా అంత్యక్రియలు

బాపట్ల, జూలై 6 : పట్టణంలోని భావపురి కాలనీకి చెందిన షేక్ రజ్జుబాషా జమ్ముకాశ్మీర్‌లో హవల్దార్‌గా పనిచేస్తూ గుండె పోటుతో మరణించాడు. మృతదేహాన్ని శుక్రవారం అర్ధరాత్రి తర్వాత బాపట్లకు తీసుకొచ్చి శనివారం సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. భావపురికాలనీ నుంచి ఇస్లాంపేట ఈద్గా వరకు బాషా భౌతికకాయానికి అంతిమ యాత్ర నిర్వహించారు. అంతిమయాత్రలో అధికారులు, సైనికులు, మాజీ సైనికులతోపాటు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పార్టీశ్రేణులతో కలిసి పాల్గొన్నారు. బాషా భౌతికకాయంపై పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పంపిన ప్రత్యేకమైన రీత్ (పూలమాల)ను మిలటరీ అధికారి కెప్టెన్ దీపక్‌సింగ్, ఆర్డీవో గంధం రవీందర్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ గుణశీలాషహీద్, మాజీ సైనిక సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు తదితరులు రజ్జుబాషా భౌతికకాయం వద్ద జోహార్లు అర్పించారు. అధికారులు, నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

కౌలురైతు ఆత్మహత్య



ర్యాలీ పేరయ్య (ఫైల్‌ఫొటో)

బాపట్ల, జూలై 6: అప్పుల బాధతాళలేక కౌలురైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బాపట్ల మండలం భర్తీపూడి గ్రామంలో జరిగింది. ఏడెకరాల పొలం కౌలుకు తీసుకొని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న రైతు ర్యాలీ పేరయ్య (64)కు వ్యవసాయంలో నష్టం వచ్చింది. అప్పులు సుమారు పది లక్షలకు పెరిగిపోయాయి. చేసేదిలేక శుక్రవారం రాత్రి మద్యంలో పురుగుమందు కలుపుకొని తాగాడు. స్థానికులు గుర్తించి పొన్నూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం తెల్లవారుజామున ఆయన మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. భౌతికకాయాన్ని వ్యవసాయశాఖ జేడీ కె.రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్, గ్రామసర్పంచ్ అచంట అమరేష్, రూరల్ సీఐ శ్రీహరి, ఈవోపీఆర్డీ పులి శ్రీనివాసరావు తదితరులు సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు.

మాజీ మంత్రి రజినీపై పోలీసులకు ఫిర్యాదు

చిలకలూరిపేట, జూలై 6 : చిలకలూరిపేట మండలంలోని పసుమర్రు గ్రామానికి చెందిన శ్రీరామ్ వెంకటేశ్వరరావు అనే వ్యక్తి మాజీ మంత్రి విడదల రజినీ, ఆమె అనుచరులు తన పొలాన్ని కబ్జా చేశారని శనివారం చిలకలూరిపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పొలం తనకు ఇప్పించాలని ఆయన ఫిర్యాదులో పోలీసులను అభ్యర్థించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం 1987లో తన తండ్రి పసుమర్రు గ్రామ శివారులో ఎకరం పొలం కొన్నారని, అప్పటి నుంచి ఆ పొలం తన ఆధీనంలో ఉన్నదని తెలిపారు. ఆ పొలాన్ని యూనియన్ బ్యాంక్‌లో తనఖా పెట్టి రుణం కూడా తీసుకున్నానని వివరించారు. అయితే తన పొలాన్ని వేరే వారికి రజినీ, ఆమె అనుచరులు తప్పుడు రిజిస్ట్రేషన్‌లు చేశారని ఆయన ఆరోపించారు. ఇందుకు సంబంధించి తనకు ఎటువంటి డబ్బు కూడా చెల్లించలేదని పేర్కొన్నారు. ఈ విషయం బయటకు చెబితే తనను చంపుతామని బెదిరించినట్లు తెలిపారు. తన పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేయకుండా హైకోర్టు నుంచి తాను స్టే కూడా తెచ్చుకున్నట్లుగా వివరించారు. ఈ విషయాలను తాను ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. పోలీసులు తనకు న్యాయం చేస్తారన్న నమ్మకంతో ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా : ఒకరి మృతి

నూజెండ్ల, జూలై 6 : ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తలార్లపల్లి సమీపంలో శనివారం జరిగింది. గుర్రపునాయుడుపాలెం గ్రామానికి చెందిన బొల్లినేని హనుమంతరావు(50) ఇటీవల కొత్తగా ట్రాక్టర్ కొనుక్కొని ఉదయాన్నే ములకలూరు వెళ్ళి గుండ్లకమ్మ నది నుంచి ఇసుక పోసుకొని గుర్రపునాయుడుపాలెం గ్రామానికి తిరిగి వస్తున్న సందర్భంలో అదుపు తప్పి రోడ్డు పక్కన తిరగబడటంతో ట్రాక్టర్ నడుపుతున్న హనుమంతరావు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఐనవోలు ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణరెడ్డి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

భార్యను కడతేర్చిన భర్త

దుర్గి, జూలై 6: అనుమానంతో భార్యను కడతేర్చిన ఘటన మండలంలోని పోలేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. శనివారం దుర్గి పోలీస్‌స్టేషన్‌లో సీఐ అలహరి శ్రీనివాసరావు ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్‌బాషాకు గురజాల మండలం దైదకు చెందిన సైదాబితో 30 ఏళ్ల క్రితం వివాహమైంది. భార్య సైదాబి (45) ఇతరులతో ఫోన్లో మాట్లాడుతుందని భర్త ఖాదర్‌బాషా అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి వారివురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో కోపోద్రిక్తుడైన ఖాదర్‌బాషా మంచం కోడుతో సైదాబి తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సైదాబి తల్లి నాగూర్‌బీ ఫిర్యాదు మేరకు డీఎస్పీ శ్రీనివాసరావు, కారంపూడి సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ అమీర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హత్య చేసిన అనంతరం భర్త ఖాదర్‌బాషా పరారు కాగా శనివారం అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరుపరిచినట్లు చెప్పారు. మృతురాలికి ముగ్గురు సంతానం.

పురుగు మందుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

వినుకొండటౌన్, జూలై 6 : వినుకొండలోని కిసాన్ ఆగ్రోటెక్ పురుగు మందుల తయారీ కేంద్రంలో శనివారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి 13.85 లక్షల రూపాయల విలువ గల పురుగు మందుల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అధికారి డీడీఏ సిహెచ్. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం తయారీ కేంద్రానికి గతంలో అనుమతులు ఉన్నప్పటికీ, నిల్వలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేక పోవడంతో యర్రంశెట్టి జయరామ్‌కు సంబంధించిన లైసెన్స్ రద్దు చేసినట్లు తెలిపారు. అదే విధంగా శివయ్య స్థూపం సెంటర్‌లోని జయలక్ష్మీ సీడ్స్, లక్ష్మీసీడ్స్ కార్పొరేషన్ షాపుల్లో రికార్డుల్లో నమోదు కాని రూ. 4 లక్షలు విలువ చేసే విత్తనాలను సీజ్ చేశామన్నారు. తనిఖీలను పసికట్టిన ఎరువులు దుకాణదారులు అర్థాంతరంగా షాపులను మూసివేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఐ రామ చంద్రయ్య, విజిలెన్స్ ఏవో వరలక్ష్మి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఆర్వీఆర్‌జేసీ విద్యార్థిని ప్రతిభ



అరికట్ల విజయలక్ష్మీ

గుంటూరు(విద్య), జూలై 6 : బెంగళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ వేఫైర్ గ్లోబల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్వీఆర్ అండ్ జేసీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో సీఎస్ఈ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న అరికట్ల విజయలక్ష్మి 25 లక్షల రూపాయల ప్యాకేజీతో అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికైనట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరుగైన విద్యాబోధనతో క్యాంపస్ ఇంటర్వ్యూలకు అవసరమైన శిక్షణ అందించడంతో టెక్నాలజీని దృష్టిలో పెట్టుకుని అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నిపుణులచే శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. ఉద్యోగం పొందిన విద్యార్థినిని కళాశాల అకడమిక్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్వి శ్రీనివాసరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సి హెచ్ శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

రేవులకు 12న జిల్లా పరిషత్‌లో వేలం

గుంటూరు సిటీ, జూలై 6 : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రేవులకు సుంకం వసూలు చేసుకొనేందుకు ఈ నెల 12వ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ వసంత రాయుడు తెలిపారు. వేలంలో పాల్గొని హక్కు దక్కించుకున్న వారికి ఈ ఏడాది జూలై 1 వ తేదీ నుంచి 2025 మార్చి 31 వ తేదీ వరకు సుంకం వసూలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అచ్చంపేట మండలంలోని చామర్రు (పడవ), చింతపల్లి (పడవ), గింజుపల్లి (పడవ), తాడ్వాయి (పడవ), మాదిపాడు (పడవ), మాదిపాడు(బల్లకట్టు), మాచవరం మండలంలోని గోవిందాపురం (బల్లకట్టు), అమరావతి మండలంలోని దిడుగు,. దరణికోట, కొల్లిపర మండలంలోని వల్లభాపురం రేవులకు 12వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సీల్డ్ టెండర్లు దాఖలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామని సీఈఓ వెల్లడించారు.



కార్యక్రమంలో పాల్గొన్న వీసీ నాగభూషణ్ తదితరులు

విజ్ఞాన్‌లో ఘనంగా భారత్ పిచథాన్ 3.0

గుంటూరు (విద్య), జూలై 6 : స్థానిక చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ప్రమోషన్స్ కొలాబరేషన్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్, విజ్ఞాన్ టీబీఐ, ఈసెల్, హెడ్‌స్టార్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో భారత్ పిచథాన్ 3.0 కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ముఖ్యఅతిథిగా హాజరై పారిశ్రామికవేత్తలతో సంభాషించి వారిని ప్రోత్సహిస్తూ, పారిశ్రామికవేత్తలకు విజ్ఞాన్ అందిస్తున్న సహకారం గురించి మాట్లాడారు. అనంతరం హైదరాబాద్‌లోని నాంది వెంచర్స్‌తో ఎంవోయూపై సంతకం చేశారు. అనంతరం ఎంవోయూ పత్రాలను నాంది వెంచర్స్ కో ఫౌండర్ వికాస్ కాట్రగడ్డకు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజోర్‌పే కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్స్ లీడ్ ఈషిత మహేశ్వరి మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి కావలసిన ఆర్థిక తోడ్పాటును కూడా అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెడ్‌స్టార్ట్ ఫౌండేషన్ ఏపీ లీడ్, అవసర్లాల కో ఫౌండర్ అశ్వతి వేణుగోపాల్, జెల్బ మాక్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జరన్ భగ్వాగర్, ఏజీఆర్ కార్పొరేట్ కన్సల్‌టెంట్స్ సీఈవో వరుణ్ ఏజీ రెడ్డి, నాంది వెంచర్స్ కోఫౌండర్ వికాస్ కాట్రగడ్డ, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహితుడే హంతకుడు !

మాచర్లటౌన్, జూలై 6: వెల్దుర్తి మండలం మిట్టమీదపల్లెలో గత గురువారం జరిగిన పులి చిన వెంకటరెడ్డి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు గుర్తించారు. ఈ మేరకు మాచర్ల పట్టణంలోని రూరల్ సర్కిల్ పోలీస్‌స్టేషన్‌లో గురజాల డీఎస్పీ శ్రీనివాసరావు హత్య కేసు వివరాలను శనివారం విలేకరులకు వెల్లడించారు. వెల్దుర్తి మండలం మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన పులి చిన వెంకటరెడ్డి, జింకల పోలిరెడ్డిలు స్నేహితులు. పోలిరెడ్డి గ్రామానికి చెందిన పద్మ అనే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. తన స్నేహితుడైన చిన వెంకటరెడ్డి కూడా పద్మతో సహజీవనం చేస్తూ సన్నిహితంగా మెలిగాడు. ఇది ప్రత్యక్షంగా చూసిన పోలిరెడ్డి వారివురిని మందలించాడు. కాగా పోలిరెడ్డి కిడ్నీ సమస్యతో బాధపడుతూ తనకు వైద్య చికిత్స చేయించమని చిన వెంకటరెడ్డికి రూ. 3 లక్షల వరకు డబ్బులిచ్చాడు. వైద్య ఖర్చులకు సుమారు రూ. 70 వేలు అవుతాయని, మిగతా డబ్బులు లెక్క చెప్పాలని పోలిరెడ్డి కోరడంతో చిన వెంకటరెడ్డి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో ఈనెల 4న వారివురు గ్రామ సమీపంలోని పొలాల్లోకి వెళ్లి మద్యం తాగారు. వివాహేతర సంబంధం, డబ్బులు విషయాలు మనసులో పెట్టుకున్న పోలిరెడ్డి.. చిన వెంకటరెడ్డి మద్యం మత్తులోకి జారుకోగానే గొడ్డలితో మెడపై విచక్షణారహితంగా నరికి హత్య చేసి పరారయ్యాడు. ఈ క్రమంలో నిందితుడు పోలిరెడ్డిని శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో మండలంలోని శిరిగిరిపాడు చెక్ పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకొని నిందితుడు పోలిరెడ్డిని కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ సురేష్, మాచర్ల రూరల్ ఎస్ఐ రాజశేఖర్, విజయపురిసౌత్ ఎస్ఐ పట్టాభి, వెల్దుర్తి ఎస్ఐ సత్యనారాయణలు ఉన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ఎరువులు, పురుగు మందు దుకాణాలపై దాడులు

● లక్ష విలువైన ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు నిలిపివేత

క్రోసూరు, జూలై 6:క్రోసూరులోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో శనివారం విజయవాడ, విశాఖపట్నంల నుంచి వచ్చిన వ్యవసాయ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. గ్రామంలోని పవన్ ఫెర్టిలైజర్స్ లక్ష్మీ నరసింహా ఎంటర్ ప్రైజెస్‌లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పవన్ ఫెర్టిలైజర్స్‌లో ఎరువుల లైసెన్స్ నందు 'ఫారం -ఓ' పొందు పర్చని కారణంగా రూ.44 వేలు విలువైన 20-20-0-13 40 బస్తాల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. లక్ష్మీనరసింహా ఎంటర్ ప్రైజెస్ షాపులో జీ-2, జీ-3 ధ్రువీకరణ పత్రాలు లేనికారణంగా రూ.53 వేల విలువైన 65 లీటర్ల బయోస్ట్రీమ్‌లెన్స్ అమ్మకాలు నిలిపివేశారు. ఇదేషాపులో కాలంచెల్లిన పురుగు మందులను నిల్వవుంచిన కారణంగా షాపు లైలెన్స్ రద్దుకోసం సిఫార్సు చేస్తున్నట్టు అధికారులు తెలియజేశారు. తనిఖీల్లో విజయవాడ నుంచి వచ్చిన ఏడీఏ బీ వెంకటేశ్వరరావు, విశాఖపట్నం నుంచి వచ్చిన ఎస్ఐ రవికుమార్, క్రోసూరు వ్యవసాయ అధికారి వేణుగోపాల్, లైజినింగ్ అధికారి పీ.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, అందించాలన్న ఉద్దేశంతోనే ఈ దాడులు చేపట్టామన్నారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేస్తే వారి పై కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సత్తెనపల్లి : పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విజిలెన్స్ ఎస్ఐ రవికుమార్, ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయ కమిషనరేట్ ఉద్యోగి వెంకటేశ్వరరావులు శనివారం తనిఖీలు చేశారు. పట్టణంలోని పలు విత్తనాల షాపులను తనిఖీచేసి విత్తన డీలర్ల వద్ద సరైన కంపెనీ సోర్స్ సర్టిఫికెట్ లేనందు 4.78 కేజల మిరప విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేశారు. వీటి విలువ రూ 3,69,210 ఉంటుంది. ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని 42.25 లీటర్ల పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఫారం-ఓ లేని 25.5లీటర్ల నానో యూరియా అమ్మకాలను నిలుపుదల చేశారు. వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, లేకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారితో లైజినింగ్ అధికారి ప్రవీణ్ ఉన్నారు.

అచ్చంపేట: మండల కేంద్ర మైన అచ్చంపేటలోని శ్రీ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్, శ్రీతిరుమల ట్రేడర్స్ ఎరువుల, పురుగుమందుల దుకాణాల్లో రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక అధికారి పీ.వెంకటేశ్వరరావు, విజిలెన్స్ అధికారులు అనుమతి పత్రాలు లేని 68,400 విలువ గల ఎరువులను నిలుపుదల చేశారు. శనివారం సాయంత్రం వ్యవసాయ, విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి షాపులోను స్టాక్ బోర్డులు అప్‌డేట్ చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. విత్తన, ఎరువులు, పురుగు మందుల షాపుల యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. నాణ్యత నిమిత్తం శాంపిల్స్ విత్తనాలను సేకరించి ప్రయోగ శాలకు పంపాలని స్థానిక ఏవోకు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఐ డీ.రవికుమార్, ఏవో ప్రవీణ్, మండల ఏవో, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.



రెంటచింతల పశువైద్యశాలలో కుక్కకు యాంటీ రేబిస్ టీకా వేస్తున్న డాక్టర్ బషీర్

పెంపుడు కుక్కలకు ప్రతి ఏటా వ్యాక్సినే తప్పనిసరి

● పశువైద్యాధికారి బషీర్ ● పలు ప్రాంతాల్లో జూనోసిస్ డే

రెంటచింతల,జూలై 6: ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని మండలంలోని మూడు పశువైద్య శాలల పరిధిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి బషీర్ మాట్లాడుతూ పెంపుడు కుక్కలను తాకిన వెంటనే యాంటీ సెప్టిక్ లోషన్ లేదా సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవాలన్నారు. ప్రతి ఏటా జూన్ 6న జరుపుకునే జూనోసిస్ దినోత్సవం నాడు పెంపుడు కుక్కలకు ఖచితంగా రేబిస్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో 42 పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు.

నకరికల్లు: నకరికల్లులోని ప్రాంతీయ పశు వైద్యశాలలో శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలను సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు నాయక్ వేశారు. పెంపుడు కుక్కలకు, పిచ్చి కుక్క వ్యాధి రాకుండా ఉండేందుకు ఈ టీకాలు వేసినట్టు ఆయన తెలిపారు. కుక్కలకు డీ వార్మింగ్ వ్యాక్సినేషన్ షెడ్యూల్‌ను ఏ విధంగా పాటించాలో పెంపుడు కుక్కల పోషకులకు వెంకటేశ్వర్లు నాయక్ తెలియ జేశారు. కార్యక్రమంలో 30 కుక్కలకు టీకాలను వేశారు.

సత్తెనపల్లి: ప్రపంచ జూనోసిస్ సందర్భంగా పశువుల డాక్టర్ మంగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కుక్కలకు ర్యాబీస్ వ్యాధి రాకుండా టీకాలను వేశారు. ర్యాబీస్ వ్యాధి లక్షణాల గురించి వివరించారు.

అచ్చంపేట: శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పెంపుడు కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలు వేసినట్టు వెటర్నరీ డాక్టర్ టీ స్వాతీదేవి తెలిపారు. యాంటీ ర్యాబీస్ టీకాలు పెంపుడు కుక్కలకు వేయటం ద్వారా పిచ్చి కుక్క వ్యాధి వచ్చే అవకాశం లేదన్నారు. మండలంలో 30 కుక్కలకు వ్యాక్సిన్ వేసినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సంగం డెయిరీ మాజీ చైర్మన్ కిలారీ రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు : ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని శనివారం క్రోసూరు, దొడ్లేరు పశు వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం 40 పెంపుడు కుక్కలకు ర్యాబీస్ వ్యాధి నిరోధకటీకాలను పంపిణీ చేశారు. పశు వైద్యాధికారి డాక్టర్ మల్లయ్య మాట్లాడుతూ యజమానులు వారు పెంచుకొనే పెంపుడు కుక్కలకు ర్యాబీస్ వైరెస్ సోకితే ప్రమాదకరంగా పరిణమిస్తుందని, వ్యాధి నిరోధానికి పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని సూచించారు. మండలంలోని క్రోసూరులో 40 కుక్కలకు, దొడ్లేరులో మరో 40 కుక్కలను టీకాలు వేసినట్టు డాక్టర్ మల్లయ్య తెలియ జేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపికపై వివాదం

నకరికల్లు, జూలై 6 : మండలంలోని చేజర్ల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎంపిక విషయంపై శనివారం ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ఇరు వర్గాలు ఘర్షణ పడుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన నార్ల రాంబాబు సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు. అందుకు ఆగ్రహించిన ఒక వర్గానికి చెందిన వ్యక్తులు శనివారం తెల్లవారు జామున రాంబాబు ఇంటి ముందున్న అతని ద్విచక్రవాహనాన్ని దహనం చేశారు. దీంతో రాంబాబు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.



వారాహి అమ్మవారి నవరాత్రుల తొలిరోజు శనివారం సత్తెనపల్లి నియోజవర్గ జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు కపోతేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పాల్గొన్నారు. - నకరికల్లు

ఇంటింటికి వెళ్లి వైద్యసేవలు అందించాలి



లెనిన్‌నగర్‌లో పరిస్థితి గురించి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో రవికుమార్

● పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా వుండేలా చూడాలి
● వైద్య శిబిరాలు కొనసాగించండి
● డీఎంహెచ్‌వో రవికుమార్
● డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

పిడుగురాళ్ల, జూలై 6: పిడుగురాళ్ల పురపాలక సంఘం పరిధిలోని లెనిన్‌నగర్, మారుతీనగర్ ప్రాంతాలలో డయేరియా అదుపులోకి వచ్చేదాకా వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి వైద్యసేవలు అందించాలని పల్నాడు జిల్లా వైద్యాధికారి రవికుమార్ తెలిపారు. శనివారం పిడుగురాళ్ల లెనిన్‌నగర్, మారుతీనగర్ ప్రాంతాలలో పర్యటించారు. పారిశుధ్యం మెరుగుపరిచేందుకు మున్సిపల్ అధికారులకు తగు సూచనలు ఇచ్చి ఆయా ప్రాంతాలలో కొనసాగుతున్న వైద్యశిబిరాలను సందర్శించి మందులు, చికిత్సకు వచ్చిన వారి వివరాలు, వ్యాధి లక్షణాలను అడిగి తెలుసుకున్నారు. లెనిన్‌నగర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పలువురిని జిల్లా వైద్యాధికారి పరామర్శించారు. అనంతరం డీఎంహెచ్‌వో రవికుమార్ మాట్లాడుతూ డయేరియా అదుపులోకి వచ్చేంత వరకు డ్రైడే పాటించాలని, పారిశుధ్యం మెరుగు పరిచి, కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. లెనిన్ నగర్, మారుతీ నగర్ ఏరియాలలో పారిశుధ్యం సక్రమంగా లేదని, కాల్వల్లో మురుగు నీరు పారుదల లేదని గుర్తించి అధికారులు తగు చర్యలకు ఉపక్రమించారు. లెనిన్‌నగర్, మారుతీనగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బ్లీచింగ్ చల్లించి వాతావరణాన్ని పొడిగా వుండేలా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి ..

లెనిన్ నగర్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుంచడంతోపాటు డయేరియాతో బాధపడుతున్న ప్రతిఒక్కరికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు వైద్యాధికారులకు సూచించారు. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిలుపు మేరకు శనివారం టీడీపీ నేతలు లెనిన్‌నగర్, మారుతీనగర్ ప్రాంతాలలో పర్యటించి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన అనంతరం వైద్యులతో మాట్లాడారు. డయేరియా ప్రబల కుండా ఎక్కడికక్కడ తగిన చర్యలు తీసుకోవాలని, ఇంటివద్దకే వైద్యులు వెళ్లి చికిత్స అందించేలా చూడాలని కోరారు. డయేరియా ప్రబలేందుకు కారణాలను గుర్తించి తగు చర్యలు తీసుకునేలా చూడాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీను, వడ్డవల్లి సాంబశివరావు, సయ్యద్ అమీర్‌అలి, చిలకా చిన్న, షేక్ మస్తాన్‌వలి, ఖాశింసైదా, కార్ సైదా, పణితి కృష్ణ, తదితరులు కోరారు.



డయేరియా బాధితులను పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డితో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నేతలు

మాచర్ల ఎమ్మెల్యేని కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

మాచర్లటౌన్, జూలై 6: మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డిని శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నియోజకవర్గ నేతలు కలిశారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. అనంతరం పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి రమేష్, ఆదిరాల జక్రయ్య, మందా మరియదాసు, వెంకయ్య, కొండలు, యాకోబు, జాను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోలి పీహెచ్‌సీ పరిధిలోకి ఆరు గ్రామాలు

రెంటచింతల, జూలై 6 : మండలంలోని గోలి గ్రామంలో నూతనంగా నిర్మించబోయే పీహెచ్‌సీ పరిధిలోకి 6 గ్రామాలను కేటాయిస్తూ పల్నాడు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ రవి ఉత్తర్వులు జారీ చేసినట్టు పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.కృష్ణారెడ్డి చెప్పారు. గోలి, జెట్టిపాలెం, పశర్లపాడు, మల్లవరం, తుమ్మకోట, పాలువాయి గ్రామాలు ఈ పీహెచ్‌సీ పరిధిలో ఉంటాయన్నారు. ఇప్పటికే ఇద్దరు వైద్యులు, ఇద్దరు సూపర్ వైజర్లు, ఇద్దరు ఫీల్డ్‌స్టాఫ్‌ను ఆస్పత్రికిలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పీహెచ్‌సీ భవన నిర్మాణానికి రూ.2.05 కోట్లు కేటాయించారని త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు.

క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

సత్తెనపల్లి, జూలై 6 : పట్టణంలో ఏరియా వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది శనివారం క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్లు ఎన్ని రకాలు?, వాటిని ఎలా గుర్తించాలి?, వాటి లక్షణాలు తదితర అంశాల గురించి ప్రజలకు వివరించారు. జూన్ 13 నుంచి ఏరియా వైద్యశాలలో వివిధ ఆస్పత్రుల డాక్టర్లు, సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్‌పై కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమం కూడా ముగిసింది. మొత్తం ఆరు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చినట్టు డాక్టర్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీ.లక్ష్మణ రావు, ఆర్ఎంవో శోభారాణి, ఏరియా వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ భూములకు కౌలు వేలం పూర్తి

మాచవరం, జూలై 6: మండలంలోని వేమవరం గ్రామంలో శనివారం దేవాలయ భూములకు కౌలు వేలంపాట నిర్వహించారు. చిదంబర రామలింగేశ్వరస్వామి దేవాలయం, గౌతమేశ్వరస్వామి దేవాలయంకు సంబంధించి 32 ఎకరాలకు గాను 1 లక్షా 50 వేల రూపాయలు వేలం జరిగినట్లు ఎగ్జిక్యూటివ్ అధికారి పుణ్యాల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సత్తెనపల్లి దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ లీలావతి, దాచేపల్లి ఈవో నెమిలిరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం

రెంటచింతల,జూలై 6 : ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ (డిస్ట్రిక్ సెలక్షన్ కమిటి)ని వేయని అప్పటి సీఎం జగన్, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా తాత్సారం చేసి ప్రభుత్వ విద్యావ్యవస్థను నాశనం చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేసి ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవనం తీసుకురానున్నారని టీడీపీ మండలపరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి అన్నారు. శనివారం గిరిజన సంక్షేమ గురుకులంలో 5 నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న 240 మంది విద్యార్థులకు ఆయన విద్యా కిట్లు అందచేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎస్.మోహనరావు అధ్యక్షత వహించగా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, నేతలు రామకృష్ణ, రాజ్‌కుమార్, మల్లయ్య, సిద్దయ్య, థామస్, సామ్యేల్, రవి, శ్రీను, శౌరీ, మునినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లలందరినీ బడిలో చేర్పిచాలి

పెదకూరపాడు, జూలై 6: మండలంలోని 76 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నేను బడికి పోతా ర్యాలీని నిర్వహించారు. బడి బయట పిల్లందరినీ బడిలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాసరెడ్డి, పీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, పీఈటీ అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా రమేష్

దాచేపల్లి, జూలై 6: దాచేపల్లి మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా ప్రముఖ బంగారం షాపు వ్యాపారి దేవరశెట్టి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి సుబ్బారావు, కోశాధికారిగా పొట్టుమూర్తి పుల్లారావు, పట్టణ అధ్యక్షుడిగా చింతా వెంకటేశ్వర్లు, యువజన అధ్యక్షుడిగా మాశెట్టి సాత్విక్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వాహకులుగా కే. శంకరరావు, రమేష్, కొత్త మల్లికార్జునరావు, మాశెట్టి బుజ్జిలు వ్యవహరించారు. కార్యక్రమంలో గురువులు, బుచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'రాంసా' సేవలు అభినందనీయం

మాచర్లటౌన్, జూలై 6: పల్నాడు ప్రాంతంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు చేయూతనిస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న రాంసా సంస్థ సేవలు అభినందనీయమని ఎంఈవో అల్లి సురేష్ కొనియాడారు. మండలంలోని కంభంపాడు జడ్పీ హైస్కూలకు రాంసా సంస్థ నిర్వాహకులు శనివారం 150 భోజన ప్లేట్లను వితరణగా అందజేశారు. ఎంఈవో సురేష్ ఆయా ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాంసా సంస్థ గౌరవ అధ్యక్షులు బైరెడ్డి వెంకటరమణ, హెచ్ఎం రామిరెడ్డి విజయకుమారి, బైరెడ్డి అమరలింగారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొప్పునూరులో 'నేను బడికిపోతా' ర్యాలీ

మాచర్ల రూరల్, జూలై 6: మండలంలోని కొప్పునూరులో శనివారం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఐవీ నాగమణి ఆధ్వర్యాన విద్యార్థులు 'నేను బడికిపోతా..' ర్యాలీ నిర్వహించారు. గ్రామ సెంటర్లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. హెచ్ఎం నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల భలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పౌలురాజు, అప్పారావు, శ్రీనివాసరావు, మధుబాబు, పెదయూసప్, రామ్మోహన్, నారాయణ పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల మొక్కు చెల్లింపు

రాజుపాలెం,జూలై6: ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ భారీ మెజార్టీతో విజయం సాధించాలని రాజుపాలెం గ్రామానికి చెందిన పెద్దింటి కొండలు, వారి కుటుంబ సభ్యులు ఎన్నికలకు ముందు మొక్కుకున్నారు. దీంతో మొక్కు చెల్లింపులో భాగంగా శనివారం బెల్లంకొండ అడ్డరోడ్డు సమీపంలోని కొళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో వారు మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పులిబండ్ల సాంబశివరావు, వాసా వెంకటేశ్వర్లు, చొక్కా శ్రీను, లేబాకుల బ్రహ్మయ్య, చొక్కా బుల్లి తదితరులు ఉన్నారు.

ఎన్నారై కృష్ణప్రసాద్ సేవలు అభినందనీయం

మాచర్లటౌన్, జూలై 6: విదేశాల్లో ఉన్నప్పటికీ మాతృభూమిలో తనవంతుగా కృష్ణ ప్రసాద్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయభాను అన్నారు. కృష్ణప్రసాద్ తన తల్లిదండ్రులు ఉన్నం నారాయణమ్మ, సత్యనారాయణ జ్ఞాపకార్థం శనివారం వైద్యశాలలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ కేపీ చారి, రిటైర్డ్ ఎంఈవో నాగయ్య, రమేష్, సాంబశివరావు, కృష్ణప్రసాద్ మిత్రులు పాల్గొన్నారు.

భర్త, అత్తమామల వేధింపులపై ఫిర్యాదు

నకరికల్లు, జూలై 6 : భర్త అత్తమామలు తనను వేధిస్తున్నారని వివాహిత స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామానికి లింగాల ఏసయ్యతో చాగల్లు గ్రామానికి లతకు 16 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు. ఇటీవల ఏసయ్య తన భార్యను, పిల్లలను పట్టించు కోవటం లేదని, అదేమని అడిగితే నా ఇష్టం వచ్చినట్టు నేనుంటా అంటూ దురుసుగా వ్యవహరించాడు. ఈ విషయమై అత్తమామలను సర్ది చెప్పాలని కోరినా అత్తమామలైన సుబ్బయ్య, పిచ్చమ్మలు, పెదమామ నాగయ్య, బావ చినకోటయ్య అతనికే వత్తాసు పలుకుతూ మరింత వేదింపులకు గురి చేస్తున్నారని లత తన ఫిర్యాదులో పేర్కొంది. నకరికల్లు ఎస్ఐ కే.నాగేంద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారాహిదేవి నవరాత్రులు ప్రారంభం

దాచేపల్లి, జూలై 6: ఆషాడమాసం ప్రారంభం కావడంతో వారాహిదేవికి నవరాత్రులలో భాగంగా శనివారం దాచేపల్లిలోని వీర్ల అంకమ్మతల్లి దేవాల యంలో అంకమ్మతల్లికి వారాహిదేవిగా ప్రత్యేక అలంకరణ చేసి నవరాత్రుల పూజలు ప్రారంభించారు. అమ్మవారిని నీలిరంగు పుష్పాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దాచేపల్లిలోని వెంకటేశ్వర మహిళా మండలి భక్తులు భక్తి గీతాలను ఆలపించారు.

మెగా డీఎస్సీతో వేలాది మందికి ఉద్యోగాలు

● ఎస్‌జీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు
● విద్యాశాఖామంత్రి లోకేశ్‌ను కలసి సమస్యలపై వినతి

పిడుగురాళ్ల, జూలై 6: కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీతో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని ఎస్‌జీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లగుండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి గరికపాటి సురేష్‌లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గొడ్డలిపెట్టుగా ఉన్న జీవో నెం.117ను తక్షణమే రద్దు చేసి ప్రాథమిక పాఠశాలు, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల అపరిష్కృతంగా వున్న సమస్యలపై సానుకూలంగా స్పందించి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్‌ను కోరినట్లు తెలియ జేశారు. కార్యక్రమంలో సంఘ నేతలు పలువురు పాల్గొన్నారు.



మంత్రి లోకేశ్‌తో ఎస్‌జీటీఎఫ్ నేతలు శ్రీనివాసరావు, సురేష్

దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ వ్యాఖ్యలు

● పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అమరావతి, జులై 6: ప్రతిపక్ష హోదా కూడా దక్కని పులివెందుల శాసన సభ్యులు వైఎస్ జగన్మోహనరెడ్డి శనివారం విలేఖరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అసత్య ఆరోపణలు, హెచ్చరికలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు పెట్టి హింసించిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. మాచర్లలో బీసీ సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేత చంద్రయ్యను వైసీపీ గూండాలు గొంతుకోసి హత్యచేసినపుడు ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు స్పందించలేదన్నారు. వైనాట్175 అని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డ 11 సీట్లకు పరిమితమై 'నేను లెగిస్తే మనిషిని కాదన్న..' చందాన వ్యవహరిస్తున్నారని ప్రవీణ్ ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల నాటికి వైసీపీ కనుమరుగవకుండా చూసుకోవాలని హితవు పలికారు. కూటమి పాలన ప్రారంభంలోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు క్యూ కుడుతన్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి కోసం డిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలసి రాష్ట్రానికి సహకారం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారన్నారు. గతంలో జగన్ కేవలం ఆయన కేసుల నుంచి రక్షించుకునేందుకు మాత్రమే డిల్లీ వెళ్లేవారని అన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి లక్ష్యం చేరుకుంటుందని ప్రవీణ్ అన్నారు.

ఎస్టీయూ నేత దేవరత్నం మృతి



దేవరత్నం (ఫైల్)

పిడుగురాళ్ల, జూలై 6: ఎస్టీయూ పల్నాడు జిల్లా సీనియర్ నాయకుడు లెనిన్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ గణితశాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న దొప్పలపూడి దేవరత్నం(52) శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. శుక్రవారం మధ్యాహ్నం తర్వాత విరోచనాలతో బాధపడుతూ ఒక్కసారిగా బీపీ డౌన్ కావడంతో పిడుగురాళ్లలో ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. దేవరత్నం మృతికి మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎంఈవోలు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ఒంగోలు రాజు, ఎస్టీయూ ఏపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీ నివాస్, ఎం రఘునాధరెడ్డి, జోసఫ్ సుధీర్‌బాబు, పీ.స్వామి, ఎల్‌వీ రామిరెడ్డి, ఎస్‌జిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లగుండ్ల శ్రీనివాసరావులు తమ సంతాపాన్ని ప్రకటించారు. ఎస్టీయూ, యూటీఎఫ్ జిల్లానేతలు, ఉపాధ్యాయులు దేవరత్నం భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



సత్తెనపల్లిలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

జగ్జీవన్ రామ్ సేవలు ప్రశంసనీయం

● 38వ వర్ధంతి కార్యక్రమంలో టీడీపీ నేతలు

సత్తెనపల్లి, జూలై 6 : దేశ రాజకీయాల్లో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ తనదైన ముద్ర వేశారని, దేశాభివృద్ధిలో ఆయన సేవలు ప్రశంసనీయమైనవని టీడీపీ నేతలు కొనియాడారు. శనివారం బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అమరావతి బస్టాండ్ సెంటర్‌ని ఆయన విగ్రహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత తొలి ఉప ప్రధానిగా సమసమాజ స్థాపనకు ఆయన కృషిచేశారని ఈ సందర్భంగా పలువురు కీర్తించారు. కార్యక్రమంలో గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఎలినేడి రామస్వామి, బండారు నాగరాజు, సయ్యద్ పెద కరిముల్లా, కంభంపాటి అబ్రహం తదితరులు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అమరావతి బస్టాండ్ సెంటర్‌లోని విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయంలోనూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు.

నకరికల్లు : మండలంలోని కండ్లకుంట ప్రాథమిక పాఠశాలలో జగ్జీవన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కండ్లకుంట మాజీ సర్పంచ్ పమిడి రామయ్య, హెచ్ఎం రత్నకుమారి, రావెల లింగయ్య, శ్రీను, చంటి, తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు : మండలంలోని జలాలపురంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మన్నవ రామారావు, పాటిబండ్ల చిన్న, గుడేటి సాగర్ బాబు, మధు, జీవన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పిడుగురాళ : పిడుగురాళ్లలో పలు సంఘాల నాయకులు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ప్రచార సమితి అధ్యక్షులు డేగల అబ్రహాం, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మీసాల బాబు, రామా ఇస్రాయేలు, సంద్రపాటి నాగేశ్వరరావు, తాళ్లూరి మల్లయ్య, వట్టెపు మరియదాసు, మంగళంపల్లి లాజర్, కొమ్ము మరియదాసు, డేగల మరియదాసు, తాళ్లూరి అంకారావు, మందా రవి, షేక్ హుస్సేన్ పలువురు జగజ్జీవనరావ్ విగ్రహానికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

క్రోసూరు: మండల కేంద్రం క్రోసూరులో శనివారం టీడీపీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల వద్ద జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు పూల దండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, మాజీ ఎంపీపీ అనుముల వెంకట రామిరెడ్డి, దుద్దుల యోహాన్, షేక్.హసాన్, సాంబయ్య, ఆది మంగారావు, రామాంజమ్మ, బ్రహ్మేశ్వరరావు, బుల్లెయ్య, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట: స్థానిక టీడీపీ మండల కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, వెనిగండ్ల కోటయ్య, పాటిబండ్ల బాపిరాజు, షేక్ మహబూబావలి, షేక్ కాసుల, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత.. నలుగురిపై కేసు

క్రోసూరు, జూలై 6 : మండలంలోని నాగవరం గ్రామం వద్ద ఏపీ 07టీడీ 3299 ఐషర్ వాహనంలో రవాణా చేస్తున్న 193 బస్తాల రేషన్ బియ్యాన్ని శనివారం తెలవారు ఝామున పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే లారీ డ్రైవర్ పెమ్మసాని బ్రహ్మేశ్వరరావు, క్లీనర్ భవనం శివలను అదుపులోకి తీసుకున్నట్టు తీసుకున్నారు. అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామానికి చెందిన పోలిశెట్టి చెంచయ్య నుంచి సేకరించిన ఈ బియ్యాన్ని నకరికల్లులోని కోళ్ళ ఫారానికి చెందిన వెంగళరావు అనే వ్యక్తికి వారు సరఫరా చేస్తున్నారన్నారు. ఎస్ఐ మహమ్మద్ షఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత ఇసుక పాలసీపై హర్షం

బెల్లంకొండ, జూలై 6 : రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక హామీని ప్రకటించటం గర్వించదగ్గ విషయం అని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ట్రక్కు ఇసుక రూ 6 వేలకు పెంచి పేదల నడ్డి విరిచారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఈనెల 8 నుంచి ఉచిత ఇసుక పాలసీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సమావేశంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, వైస్ సర్పంచ్ సుభానీ, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇబ్రహీం, బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, పీఎస్‌కే రసూల్, చిట్టి, సలాం, సయ్యద్ జబ్బార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట


తొలి ఏకాదశి పండుగ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ

పండుగ వైభవంగా జరగాలి

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి
అధికారులు సమన్వయంతో పండగను విజయవంతం చెయ్యాలి
ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు

వినుకొండటౌన్, జూలై 6: వినుకొండ కొండమీద ఈనెల 17 తేదీన తొలి ఏకాదశి, పట్టణంలో జరిగే మొహరం పండుగలను ఈ ఏడాది వైభవంగా జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చెయ్యాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ, మున్సిపల్, దేవదాయశాఖ, ఆర్‌అండ్‌బీ, మెడికల్, స్వచ్ఛంద, వ్యాపారులు సమన్వయంతో పనిచెయ్యాలని కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం కమిషనర్ తోట కృష్ణవేణి అధ్యక్షతన తొలిఏకాదశి, మొహరం పండుగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. వైభవంగా తొలి ఏకాదశి తిరునాళ్ల జరగాలని, పండుగ రియల్ ఎస్టేట్ వెంచర్లో కాదని, పట్టణంలో జరుగుతుందన్నారు. మొహరం, తొలి ఏకాదశి ఒకే రోజు రావడం విశేషం అని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సీఐ సాంబశివరావుకు సూచించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా చిన్న కొండతో పాటు, పెద్ద కొండపై నీరు, ఫలహారం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. శాంతి ఆశ్రమ ట్రస్ట్ ద్వారా అఖండ జ్యోతి, భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తామని తెలిపారు. భక్తులు కొండపైకి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పండుగ సందర్భంగా కొండకు వచ్చే భక్తులకు కేవలం రూ.20, 30కే కొబ్బరి కాయలు అమ్మాలని, రూ.15 వాటర్ బాటిల్ అమ్మేలా దేవదాయ శాఖ అధికారుల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. గతం రెండు సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం కొండ పైన, కింద భాగంలో ఏర్పాటుచేసిన బారికేడ్లకు కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించలేదని ఆర్‌అండ్‌బీ అధికారుల ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. బిల్లులు చెల్లించే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రామలింగేశ్వరస్వామి పూజారి ఫణితేజశర్మ అధికారులతో మాట్లాడుతూ కొండపై మందుబాబులు, గంజాయి బ్యాచ్, నిత్యం కొండపైకి వచ్చి అల్లర్లకు పాల్పడుతున్నారని, 15 రోజుల క్రితం బాల ఆంజనేయస్వామి దేవస్థానం తలుపులు పగలగొట్టారని, తనపై నిత్యం దాడులకు పాల్పడుతున్నారని, వారి నుంచి రక్షణ కల్పించాలని అధికారుల ముందు వాపోయారు. ఎమ్మెల్యే జీవీ స్పందిస్తూ సీఐని పిలిచి ఆకతాయిలపై, గంజాయి బ్యాచ్‌పై కేసు నమోదు చెయ్యాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నిశంకర శ్రీనివాసరావు, నాగశ్రీను, పత్తి పూర్ణ, అయూబ్ ఖాన్, గందం కోటేశ్వరరావు, మేడమ్ రమేష్, ఆర్‌ఎస్‌ఎస్ అధ్యక్షుడు రవిబాబు, పవన్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

కూటమి విజయంతో తిరుమలకు మహిళల పాదయాత్ర

● వేల్పూరులో పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ


పాదయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

వేల్పూరు(శావల్యాపురం), జూలై 6: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి చారిత్రాత్మక విజయాన్ని సాధించడంతో పాటు సీఎంగా చంద్రబాబు, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలోని వేల్పూరు గ్రామానికి చెందిన 30మంది తెలుగింటి ఆడపడుచులు జడ్పీటీసీ పారా హైమావతి ఆధ్వర్యంలో కాలినడకన తిరుమలకు వెళ్లి వెంకటేశ్వరస్వామికి మొక్కుబడులు తీర్చుకొనేందుకు శనివారం పాదయాత్రను చేపట్టారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు వేల్పూరుకు విచ్చేసి తెలుగు మహిళలు చేపట్టిన పాదయాత్రను జండా ఊపి ప్రారంభించారు. జీవీ, మక్కెనలు కొంతదూరం మహిళలతో కలసి పాదయాత్రలో పాల్గొని వారికి సంఘీబావం తెలిపారు. వేల్పూరు మాజీ సర్పంచ్, దివంగత నేత పారా హైమారావు ఇంటి నుండి పాదయాత్రను ప్రారంభించి గ్రామదేవత అద్దంకమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాదయాత్రను కొనసాగించారు. ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ కూటమి గెలుపు కోసం టీడీపీ కార్యకర్తలు, మహిళలు దేవుళ్ళకు మొక్కుకొని వాటిని తీర్చుకొనేందుకు వందలాది కిలోమీటర్లు పాదయాత్రలు చేయడం అభినందనీయమని, తెలుగు మహిళలు పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే జీవీ అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీనిచ్చారు. టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, వేల్పూరు మాజీ సర్పంచ్ బొల్లా శివపార్వతి, సీనియర్ నాయకులు బొల్లా పేరయ్య, దొడ్డా ఏడుకొండలు, సాదినేని కృష్ణమూర్తి, గడిపూడి విశ్వనాథం, యరమాసు కోటేశ్వరరావు, గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, బత్తుల వెంటేశ్వర్లు, యేగినాటి తిరుపతిరావు, పావులూరి శ్రీనివాసరావు, బోయపాటి మహేష్, జుంజు యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకొనేందుకు సైకిల్‌పై తిరుపతికి..

బొల్లాపల్లి, జూలై 6: మండలంలోని సీతారామపురం తండాకు చెందిన హరి, కోటినాయక్ అనే ఇద్దరు టీడీపీ కార్యకర్తలు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం, ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు గెలిచిన సందర్భంగా సీతారామపురం తండా నుంచి తిరుపతి వరకు మొక్కుబడిలో భాగంగా సైకిల్ యాత్ర శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై సైకిల్ యాత్రను ప్రారంభించారు. సైకిల్‌పై తిరుపతికి వెళ్ళటం పట్ల హరి, కోటి నాయక్‌లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జున రావు, జనసేన ఇన్‌చార్జ్ రాయల నాగశ్రీను, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలు, శిక్షలపై అవగాహన పెంచుకోవాలి

లింగారావుపాలెం(యడ్లపాడు), జూలై 6: భారతీయ న్యాయవ్యవస్థలోని చట్టాలు, శిక్షలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో జి.శాంతకుమారి అన్నారు. మండలంలోని లింగారావుపాలెం జెడ్పీ హైస్కూల్‌లో కేంద్ర ప్రభుత్వం నూతనంగా మార్పుచేసిన మూడు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీడీపీవో మాట్లాడుతూ బాలల హక్కులు, లైంగిక వేధింపుల పట్ల జాగ్రత్తల గురించి వివరించారు. లీగల్ కం ప్రొబేషన్ అధికారి ప్రశాంతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయసంహిత-2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత-2023, భారతీయ సాక్ష్య అధినియం-23 అనే మూడు చట్టాలను అమలులోకి తెచ్చిందన్నారు. ఆయా చట్టాల వలన కలిగే ప్రయోజనాలు, ప్రజలకు లభించే రక్షణ తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో శౌరిబాబు, హెచ్‌ఎం వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు శివరామకృష్ణయ్య పాల్గొన్నారు.

సీపీఎం నాయకులపై దాడులు అరికట్టకపోతే బుద్ధి చెబుతాం

నరసరావుపేట టౌన్, జూలై 6: సీపీఎం నాయకులపై దాడులను ప్రభుత్వం అరికట్టకపోతే తగిన బుద్ధి చెబుతామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కామినేని రామారావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ఇవ్వాల్సిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ టీడీపీ నాయకులు రొంపిచర్ల మండలం పరగటిచర్లలో మాజీ ఎంపీపీ చిగురుపాటి ఆదినారాయణ ఇంటి వద్దకు వచ్చి తీసుకోవాలని చాటింపు వేయించారన్నారు. దీనిపై లబ్దిదారులు సీపీఎం నాయకుడు కామినేని రామారావును ఆశ్రయించగా కలెక్టరేట్‌లో ఫిర్యాదుచేయడాన్ని ఓర్వలేని టీడీపీ నాయకులు రామారావుపై దాడిచేశారన్నారు. అనంతరం ర్యాలీగా డీఎస్పీ కార్యాలయంకు వెళ్లి అదనపు ఎస్పీ లక్ష్మీపతికి వినతిపత్రం అందజేశారు. రామారావుపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, వై రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు, ఎస్ ఆంజనేయనాయక్, జీ రవిబాబు, ఏ లక్ష్మీశ్వరరెడ్డి, కాళిదాసు, చలమయ్య, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల పేరిట రాష్ట్రంలో భారీ కుంభకోణం


ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూలై 6: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరిట భారీ కుంభకోణం జరిగిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. శనివారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొన్న తన సొంత నియోజకవర్గంలో, నిన్న మాజీ ముఖ్యమంత్రి సొంత జిల్లా, సొంత నియోజక వర్గం పులివెందులలో వెలుగుచూసిన అక్రమాలు ఈ భారీ అవినీతిలో కొంత మాత్రమేనని నిప్పులు చెరిగారు. పేదలకు, పెత్తందారులకు మధ్య పోరాటం అంటూ పేదల ఇళ్ళ పేరిటనే వేల కోట్లు మేసేసిన ఘరానా దొంగ జగన్ అని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. వారి ఐదు సంవత్సరాల హయాంలో పేదలకు ఇళ్ళస్థలాల పేరు చెప్పి జగన్ రూ 11వేల కోట్లకు పైగా ఖర్చు చేశారని, అందులో సింహభాగం వైసీపీ నేతల జేబుల్లోకే వెళ్ళాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల్లో వెలుగుచూస్తున్న అక్రమాలపై ఆయన విరుచుకుపడ్డారు. పసుమర్రు అనే చిన్న గ్రామంలోనే జగనన్న కాలనీ పేరిట సేకరించిన భూముల్లో కొట్టేసిన కమీషన్ రూ.1.16 కోట్లు రైతుల ఫిర్యాదుతో అవినీతి మంత్రి తిరిగి చెల్లించారని, గుదేవారిపాలెంలో అలాగే కోటికి పైగా వసూలు చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఊరిలో వైసీపీ నేతలు, అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వ పెద్దలు పెద్ద ఎత్తున డబ్బులు దండుకున్నారని, అవన్నీ తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే జరిగాయన్నారు. కింద నుంచి పైవరకు పంచుకొని పేదల ఉసురుపోసుకున్నారని మండి పడ్డారు. ఏ ఊరిలో ఎక్కడ జగనన్న కాలనీలు ఇవ్వాలో ముందే నిర్ణయించుకొని ఆ విషయం స్థానిక రైతులతో చెప్పకుండా కారుచౌకగా బినామీల పేరిట భూములు కొనుగోలు చేసి తిరిగి అవే భూములు ప్రభుత్వానికి మార్కెట్ రేట్ల కన్నా ఎక్కువకు అమ్మి వైసీపీ నేతలు సొమ్ము చేసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదో ఇన్‌సైడ్ ట్రేడింగ్ స్థాయిలో చేశారన్నారు. వాటన్నింటి పైన సమగ్ర దర్యాప్తు చేయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరతానని, ప్రస్తుతం తమ ఎంఎల్‌సీ ఫిర్యాదుతో ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందులలో విచారణకు ఆదేశించారని, ఇదేవిధంగా రాష్ట్రం మొత్తం జగనన్న కాలనీల పేరుతో దోచుకున్న వారి లెక్కలు తేల్చాలన్నారు.

రొంపిచర్లలో తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం


రొంపిచర్లలో తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

రొంపిచర్ల, జూలై 6: రొంపిచర్లలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ ఉన్న తహసీల్దార్ కార్యాలయాన్ని పోలీసుస్టేషన్ క్వార్టర్స్‌లోకి మార్చారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందజేయాలన్నారు. ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు సంవత్సరానికి అందజేస్తుందన్నారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. సాగర్ కాలువలు పూడికతో మూసుకు పోయాయని తెలిపారు. మండలంలో తీర్మానాలను ఆమోదించాలని ఎంపీపీ గడ్డం బాలనాగమ్మకు సూచించారు. గురుకుల పాఠశాలల్లో ప్రతి విద్యార్థిని చేర్పుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీవో లక్ష్మీకుమారి, పులుకూరి జగ్గయ్య, పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, మొండితోక రామారావు, కుమ్మెత కోటిరెడ్డి, లింగా వెంకటేశ్వర్లు, శాఖమూరి రామ్మూర్తి, ఇంటూరి ప్రసాదు, గడిపూడి నరసింహారావు, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి ఏడుగురు ఎంపీటీసీలు హాజరు

సర్వసభ్య సమావేశానికి ఎంపీపీతో కలిపి ఏడుగురు ఎంపీటీసీలు హాజరయ్యారు. అన్నవరం, ఆరేపల్లి, గోగులపాడు, నలగార్లపాడు, వడ్లమూడివారిపాలెం, విప్పర్ల, వీరవట్నం ఎంపీటీసీలు రాపూరి కుమారి, మోతుకూరి వెంకటేష్, నక్కా ఏసోబు, వెంకటరెడ్డి, ముక్కా పూర్ణమ్మ, తెలగనేని వెంకటేశ్వరరావులు హాజరయ్యారు. వీరితో కో-ఆప్షన్ మెంబరు షేక్ చింతపల్లి చినబాబు హాజరయ్యారు. ఐతే వీరిలో ఎంపీపీ గడ్డం బాల నాగమ్మ మినహా మిగిలిన సభ్యులు సంతకాలు చేసి సమావేశం పూర్తికాకముందే వెళ్ళిపోయారు. సర్పంచ్‌లు ఒకరిద్దరు మినహా ఎవ్వరూ హాజరు కాలేదు.

ప్రజారోగ్యానికి క్రీడలు ఎంతో కీలకం

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


స్టేడియంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, జూలై 6: ప్రజారోగ్యానికి క్రీడలు ఎంతోకీలకం అని, క్రీడల్ని ప్రోత్సహిద్దామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో ఉన్న డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ శారీరకంగా, మానసికంగా ఉత్తేజంగా ఉంచేవి క్రీడలు మాత్రమేనన్నారు.

ఉపాధ్యాయుడు దేవరత్నం మృతికి ప్యాప్టో సంతాపం

నరసరావుపేట టౌన్, జూలై 6: పిడుగురాళ్ళ మండలం లెనిన్ నగర్ జడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు దొప్పలపూడి దేవరత్నం అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందడం పట్ల ప్యాప్టో పల్నాడు జిల్లా ఛైర్మన్ బెజ్జం సంపత్‌బాబు విచారం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపినవారిలో ప్యాప్టో సెక్రటరీ వీ అశోక్, నాయకులు నివాళులర్పించారు.

షార్ట్‌సర్క్యూట్ కారణంగా గృహం దగ్ధం

● రూ.2లక్షల ఆస్థి నష్టం

రొంపిచర్ల, జూలై 6: మండలంలోని అన్నవరప్పాడు గ్రామంలో శనివారం అర్ధరాత్రి వర్షం కురిసే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి మరలా వచ్చింది. ఈ క్రమంలో షార్ట్‌సర్క్యూట్ జరిగి గ్రామానికి చెందిన మక్కెన చిన్నమ్మాయి గృహం, నగదు, గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో సుమారు రూ.2లక్షల మేర ఆస్థి నష్టం సంభవించినట్టు బాధితురాలు తెలిపారు.

పెంపుడు జంతువులకు వ్యాక్సిన్‌లు

నరసరావుపేట లీగల్, జూలై 6: ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ పశువుల వైద్యశాలలో 90 పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. కార్యక్రమంలో నరసరావుపేట డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, అదనపు డైరెక్టర్ డాక్టర్ కళావతి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ మార్పు

33 కేవీ లైన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

వినుకొండ, జూలై 06: పట్టణంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించి, నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని, ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమదృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని విష్ణుకుండీనగర్, రెడ్డినగర్ ఇండ్లపై ప్రమాదకరంగా ఉన్న 33 కేవీ విద్యుత్‌లైన్ పునరుద్ధరణ పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యుత్ తీగల కారణంగా ముగ్గురు విద్యార్థులకు ప్రమాదం జరిగిందని, ఇరువురు చిన్నారులు మృతిచెందారని, సమస్యను పరిష్కరించాలని గత పాలకులను పెద్ద సంఖ్యలో మహిళలు కోరినా పట్టించుకున్న దాఖలాలు లేవని తెలిపారు. త్వరలో ముట్లకుంట కాలనీ, రైల్‌పేటలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వార్డులోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, మాజీ కౌన్సిలర్ వాసిరెడ్డి హనుమంతరావు, మిలటరీ వెంకట్రావు, పత్తి పూర్ణ, కంకణాల వెంకటేశ్వర్లు, నరసింహారావు, రామినేని శ్రీనివాసరావు, అప్పారావు, జి.రాఘవ, సీహెచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం


విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

శావల్యాపురం, జూలై 6: పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి ప్రమాదకరమని, పొగాకు ఉత్పత్తులను ప్రతిఒక్కరూ నిషేధించాలని ఆషా నేడల్ ఆఫీసర్, సోషల్ వర్కర్ నందిగం సురేష్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేకదినం సందర్భంగా శావల్యాపురం, వేల్పూరు జడ్పీపాఠశాలల్లో విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభకనబరచినవారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రావిపూడి రమ్య మాట్లాడుతూ పొగతాగడం వలన ఊపిరితిత్తులు దెబ్బతిని క్యాన్సర్ వ్యాధిబారినపడే ప్రమాదముందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం చట్టరీత్యా నేరమని అన్నారు. హెచ్‌ఎంలు బొడ్డపాటి విజయలక్ష్మి, మహబూబ్ సుభానీ, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

మోటారు సైకిల్ దహనం

నూజెండ్ల, జూలై 6: పాతకక్షల నేపథ్యంలో మోటారుసైకిల్ దహనం చేసిన సంఘటన నూజెండ్లలో శనివారం మధ్యాహ్నం జరిగింది. గ్రామానికి చెందిన అడపాల మణికంఠ సంవత్సరంన్నర క్రితం అదే గ్రామానికి చెందిన ఎండ్లూరి రామకృష్ణ కారు అద్దాలు పగలగొట్టిన సందర్భంలో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో మణికంఠ ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న మోటారు సైకిల్‌ను ఎండ్లూరి రామకృష్ణ పెట్రోల్ పోసి దహనం చేసినట్టు అడపాల మణికంఠ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఐనవోలు ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి : ఎంఈవో

శావల్యాపురం, జూలై 6: నేను బడికి పోతా.. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి మండలంలోని అన్ని ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో మద్దిగుంట్ల సాంబశివరావు అన్నారు. మండలంలోని శానంపూడి ఎస్సీకాలనీ, బొందిలిపాలెం మెయిన్, బీసీకాలనీలలో ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆయన తనిఖీచేశారు. రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాలు, స్కూల్‌కిట్స్ పంపిణీ తదితర అంశాలను పరిశీలించారు. హెచ్‌ఎంలు పాల్గొన్నారు.


ఈపూరు రామకృష్ణా ఫర్టిలైజర్స్‌లో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ఎరువుల షాపులలో విజిలెన్స్

ఈపూరు, జూలై 6: ఈపూరులో శనివారం రాత్రి ఎరువుల షాపులను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. మనగ్రోమోర్,రామకృష్ణా ఫర్టిలైజర్స్ షాపులలోని ఎరువులు, పురుగుమందులు తనిఖీ చేశారు. రామకృష్ణా ఫర్టిలైజర్స్ షాపులో గడువుతీరిన రూ.18వేల 190 విలువ గల ఎరువుల ఏపాం మందులను గుర్తించి అమ్మకాలు నిలిపి వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ వ్యాపారం చేసుకునే డీలర్లు నాణ్యతా పరిమాణాలు పాటించాలన్నారు. రైతులు కూడా లైసెన్స్ ఉన్న షాపులలోనే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తీసుకోవాలని, బిల్లులు తీసుకోవాలన్నారు. తనిఖీలలో వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం డీడీఏ సిహెచ్ శ్రీనివాసరావు, విజిలెన్స్ ఎస్ఐ రామచంద్రయ్య, భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయాధికారి పి వరలక్ష్మీ, మండల వ్యవసాయాధికారి ఆర్ రామారావు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి డిప్యూటీ రిజిస్ట్రార్ నాగశ్రీనివాస్, జిల్లా సహకార ఆడిట్ అధికారి డీ శ్రీనివాస్, స్వర్ణ చినరామిరెడ్డి తదితరులు

నరసరావుపేట టౌన్, జూలై 6: నరసరావుపేటలోని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ రిజిస్ట్రార్ యు నాగశ్రీనివాస్ మాట్లాడుతూ సహకారరంగం ద్వారా భవిష్యత్‌కు నిర్మాణాత్మక అభివృద్ధి అనేది 2024 నినాదం అన్నారు. విశిష్ట అతిథి విజయవాడ కోఆపరేటివ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎం రామ్మోహన్ మాట్లాడుతూ సహకార దినోత్సవం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, 54 అంశాలను ఎంచుకుందన్నారు. సహకార సంఘాల ద్వారా సత్వర అభివృద్ధి, ఆర్థికసుస్థిరత, ఉద్యోగ భద్రత, నైపుణ్యాల అభివృద్ధి, సామాజిక రక్షణ, పర్యావరణ పరిరక్షణ, సహజవనరుల అభివృద్ధి వంటి 17 లక్ష్యాలను సాధించాలని నిర్ణయించిందన్నారు. సబ్‌డివిజన్ కోఆపరేటివ్ ఆఫీసర్ స్వర్ణ చినరామిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి డీ శ్రీనివాస్, మేనేజర్ నాగేశ్వరరావు, జీడీసీసీబీ సిబ్బంది, సహకారశాఖ అధికారులు, పీఏసీఎస్, డీసీసీబీ రీజినల్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడ్డ జగ్జీవన్‌రామ్

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


నరసరావుపేట: జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదతరులు


వినుకొండ: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళలర్పిస్తున్న ఎమ్మెల్యే జీవీ, పక్కనే మాజీ ఎమ్మెల్యే మక్కెన, టీడీపీ నాయకులు


నరసరావుపేట లీగల్: నివాళులర్పిస్తున్న న్యాయవాద సంఘ సభ్యులు

నరసరావుపేట టౌన్, జూలై 6: బాబు జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త అన్నారు. అతి చిన్న వయస్సులో ఎంపీగా ఎంపికయ్యారని, మొదటిసారిగా కార్మికశాఖమంత్రిగా ఎంపిక అయ్యారన్నారు. భారతపార్లమెంట్‌లో నలభై ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించమే కాకుండా, ఉపప్రధానిగా పనిచేశారన్నారు. ఆయన తనయ లోక్‌సభ స్పీకర్‌గా పనిచేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో విభిన్నప్రతిభావంతుల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునిల్, చింతిరాల బాలు, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

నరసరావుపేట లీగల్, జూలై 6: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్‌కి స్థానిక న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని న్యాయవాద సంఘ కార్యాలయంలో నిర్వహించారు. న్యాయవాదసంఘ అధ్యక్షుడు మేదరమెట్ల నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యు లు, న్యాయవాదులు కాకుమాను బాల హనుమంతారెడ్డి, బాపతు ప్రసాదరెడ్డి, మోరా ప్రతాపరెడ్డి, మద్ది సుభాషిణీ, రాధిక, రమాదేవి, గుండాల సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ, జూలై 6: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. సీపీఎం, సీపీఐ, వివిధ దళిత సంఘాల నాయకులు, ఆరోగ్యమిత్ర సంఘాలు పూలమాల వేసి నివాళులర్పించారు.

● చిలకలూరిపేట అర్బన్, జూలై 6: బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం టీడీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను వారు స్మరించుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్తగా, బాబూజీగా ప్రసిద్ధులని, భారత పార్లమెంట్‌లో 40 సంవత్సరాలపాటు వివిధ మంత్రి పదవులను కొనసాగించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మద్దమాల రవి, గట్టుపల్లి మాణిక్యాలరావు, ఇనగంటి జగదీష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

యడ్లపాడు, జూలై 6: 16వ నంబరు జాతీయరహదారిపై యడ్లపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. యడ్లపాడు గ్రామానికి చెందిన పి.సతీష్‌బాబు, షేక్ చాన్‌బాషాలు శనివారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై వెళ్లి సమీపంలోని తోటలో మద్యం తాగారు. అనంతరం ఇరువురూ ద్విచక్రవాహనంపై జాతీయరహదారి సర్వీసు రోడ్డు గుండా ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో ద్విచక్రవాహనం అదుపు తప్పి అదే మార్గంలో ముందు వెళుతున్న టాటా ఏస్ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. దీనితో సతీష్‌బాబు, చాన్‌బాషాలు రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.